www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 171 | గురువారం 15, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# భాషపై రగడ

- నల్గొండ సభలో కేసీఆర్ భాష అభ్యంతరకరం
- "కాళేశ్వరం ఏం పీకనీకి పొయ్యారు" అనడం సబబా అంటూ ఫైర్
- కాళేశ్వరంపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్
- సభకు రాకుండా కేసీఆర్ పారిపోయారు
- 'భాషపై రగడ'.. హాట్‌హాట్‌గా తెలంగాణ అసెంబ్లీ
- సీఎం రేవంత్ రెడ్డి


2లో






## బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి

వార్త 2లో

## తెలంగాణ నుంచి కాంగ్రెస్ రాజ్యసభ సీట్లు ఖరారు..



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ నుంచి కాంగ్రెస్ రాజ్యసభ సీట్లు ఖరారు అయ్యాయి. రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్‌కు రాజ్యసభ సీట్లు ఖరారు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. మధ్యప్రదేశ్ నుంచి అశోక్ సింగ్, కర్ణాటక నుంచి అజయ్ మాకెన్, డాక్టర్ సయీద్ నసీర్ హుస్సేన్, జీసీ చంద్రశేఖర్‌కు అవకాశం కల్పించారు. వీరంతా రేపు నామినేషన్లు దాఖలు చేయనున్నారు. కాంగ్రెస్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కుమారుడే అనిల్ కుమార్ యాదవ్.



## దమ్ముంటే కేసీఆర్‌ను సభకు రమ్మనండి

### రాజగోపాల్ రెడ్డి సవాల్

హైదరాబాద్:అక్షిత ప్రతినిధి :

రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు మంత్రి పదవి అనేది పార్టీ అంతర్గత వ్యవహారమని.. తనకు మంత్రి రాలేదని చెబుతూ పార్టీని చీల్చే కుట్ర చేస్తున్నారన్నారు. తమలో తమకు చిచ్చు పెట్టి అధికారంలోకి రావాలని కలలు కంటున్నారన్నారు.

బీఆర్ఎస్ పాచికలు పారవని.. వాళ్ల కుట్రలు సాగవన్నారు. దమ్ముంటే కేసీఆర్‌ని సభకు రమ్మనండంటూ రాజగోపాల్ రెడ్డి సవాల్ విసిరారు. గత ప్రభుత్వ వైఫల్యాలు బయట పెడుతుంటే బీఆర్ఎస్ నేతలు తట్టు కోలేక పోతున్నారన్నారు. పదేళ్లు పరిపాలించి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి దోచుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దని దుయ్య బట్టారు. త్యాగాలను అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చిన ఒక్క కుటుంబం.. లక్షల కోట్లను దోచుకుందని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.



## బడ్జెట్ చర్చపై ప్రభుత్వం సీరియస్‌గా లేదు

వార్త 2లో


2లో

## సీఎం ప్రజావాణిని వినడం లేదు.. ఢిల్లీవాణినే వింటున్నారు

పాత పద్ధతులే కొనసాగించడానికి కొత్త ప్రభుత్వం ఎందుకు ?
బడ్జెట్‌లో ప్రస్తావనే లేదు
బతుకమ్మ చీరల పంపిణీ కొనసాగిస్తారా?
ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్‌ను తిట్టడం మానేసి కోతలు లేని విద్యుత్తును పంపిణీ చేయాలని సవాలు చేశారు..ఎమ్మెల్సీ కవిత

## అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

శాసనసభలో కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు బయటకు వచ్చారు. అనంతరం మీడియా పాయింట్ వద్దకు వెళ్తుండగా వారిని పోలీసులు, మార్షల్స్ అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. సభ జరుగుతున్నప్పుడు మీడియా పాయింట్ వద్దకు అనుమతి లేదని పోలీసులు చెప్పగా, ఉత్తర్వులు చూపాలని ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. సభలో మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదని, మీడియా పాయింట్ వద్ద కూడా అవకాశం లేదా..? అని ప్రశ్నించారు. బారికేడ్లు అడ్డుగా పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అక్కడే బైఠాయించారు. ఈ నిరసనలో హరీశ్‌రావు, కేటీఆర్, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కడియం శ్రీహరి, సబితా ఇంద్రారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వివరాలు 2లో..

## కంచెర గాడిదలకు అధికారం ఇక కలే..

## కేసీఆర్‌పై సీఎం రేవంత్ ఆగ్రహం



## ఎంపీగా మరోసారి అవకాశం ఇవ్వండి.. ధర్మపురి

## రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన సోనియా గాంధీ



జైపూర్,అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ పార్టీ నేత సోనియా గాంధీ ఇవాళ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. రాజస్థాన్ నుంచి ఆమె తన నామినేషన్ ఫైల్ చేశారు. నామినేషన్ దాఖలు చేస్తున్న సమయంలో రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వద్రా, అశోక్ గెహ్లోట్, గోవింద సింగ్ దోస్తాలు ఉన్నారు.

# బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా ఏలేటీ మహేశ్వరరెడ్డిని ఆ పార్టీ హై కమాండ్ బుధవారం నాడు అధికారికంగా ప్రకటించింది. ఫ్లోర్ లీడర్‌తో పాటు మిగతా సభ్యులను కూడా అధిష్ఠానం నియమించింది. డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా పాయల్ శంకర్, చీఫ్ విప్‌గా పాల్వాయి హరీష్ బాబు, విప్‌గా ధన్ పాల్ సూర్యనారాయణ, ట్రెజరర్‌గా పైడి రాకేష్ రెడ్డి, ఆఫీస్ సెక్రటరీగా రామారావు పాటిల్‌ను బీజేపీ హై కమాండ్ నియమించింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ 8 సీట్లను గెలుచుకున్న విషయం తెలిసిందే.కాగా.. ఏలేటి మహేశ్వర రెడ్డి నిర్మల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లో ఆయన ప్రజారాజ్యం పార్టీలో ఎమ్మెల్యేగా పనిచేశారు. అయితే అసెంబ్లీ బీఏసీ సమావేశానికి 8 మంది బీజేపీ ఎమ్మెల్యేల్లో ఒకరిని పిలవాలని ఆ పార్టీ శాసనసభ్యులు స్పీకర్‌ను కోరారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డిని పిలవాలని బీజేపీ ఎమ్మెల్యేలంతా సంతకాలు చేసిన లేఖను స్పీకర్‌కు అందించిన విషయం తెలిసిందే. దీంతో బీజేపీ నుంచి ఏలేటి మహేశ్వరరెడ్డి బీఏసీ సమావేశానికి హాజరయ్యారు. దీనిని బట్టి బీజేపీ శాసనసభా పక్షనేతగా ఏలేటి మహేశ్వరరెడ్డి పేరును బీజేపీ హై కమాండ్ ఖరారు చేసింది.

# బడ్జెట్ చర్చపై ప్రభుత్వం సీరియస్‌గా లేదు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ కొనసాగుతోంది. ఈ చర్చకు కోరం లేదని తొలుత బీఆర్ఎస్ అభ్యంతరం తెలిపింది. దీనికి 18 మండి సభ్యులం ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు సమాధానమిచ్చారు. 14 మందే ఉన్నారని.. లెక్కించండంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హుకుం జారీ చేశారు. బీఆర్ఎస్ తరుపున బడ్జెట్‌లో కడియం శ్రీహరి చర్చలో పాల్గొన్నారు. బడ్జెట్‌పై ఎవరు రిప్లై ఇస్తారని కడియం ప్రశ్నించారు. కొన్ని కారణాల వల్ల ఫైనాన్స్ మినిస్టర్ భట్టి విక్రమార్క సభకు హాజరు కాలేదని.. బడ్జెట్‌పై రిప్లై సమయానికి వస్తారని శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు బదులిచ్చారు. బడ్జెట్ చర్చపై ప్రభుత్వం సీరియస్‌గా లేదని అర్థమవుతోందని కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ ఎప్పుడైనా ఇందిరమ్మ పాలన అనే అంటుందని.. ఆమె పాలనలో ఎమర్జెన్సీ ఎవరూ మర్చిపోలేర న్నారు. అంతకంటే నిర్బంధాలు ఏమీ ఉండవని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీదే కుటుంబ పాలన.. ఒక్క కుటుంబానికే నేతలంతా సేవ చేస్తున్నారని కడియం విమర్శించారు. మీరు కుటుంబం కోసం పనిచేస్తూ మాది కుటుంబపాలన అని ఎట్లా అంటారని ప్రశ్నించారు. ఇవాళ ఎజెండా అది కాదు బడ్జెట్ మీద మాట్లాడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# ఎంపీగా మరోసారి అవకాశం ఇవ్వండి.. ధర్మపురి అరవింద్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడుగా మరోసారి అవకాశం కల్పిం చాలని, 5సంవత్సరాలు అవినీతి లేకుండా పరిపాలన చేసానని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఆయన బుధవారం వసంత పంచమి సందర్భంగా పార్లమెంట్ స్థాయి బీజేపీ పార్టీ కార్యాల యాన్ని ఆర్మూర్ పట్టణంలో ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. మోడీ చరిస్మాతో మరోసారి కేంద్రంలో అధికారంలోకి రాబోతున్నామ న్నారు. 2019 ఎన్నికల్లో చెప్పినట్లు పసుపు రైతులకు పసుపు బోర్డు తెచ్చామని దాంతో పసుపుకు మద్దతు ధర పెరిగిందన్నారు. పార్లమెంట్ పరిధిలోని ఆర్వోబి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. జిల్లా కేంద్రంలోని మాదవ్ నగర్ రైల్వే బ్రిడ్జి కోసం 35 సంవ త్సరాలుగా ప్రజలు పోరాడారని, అది గమనించి నా హయాంలో రైల్వే మంత్రితో మాట్లాడి రైల్వే బ్రిడ్జి పనులు ప్రారంభించామని, ఈ సంవత్సరంలో ప్రారంభించుకోబో తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. మరోసారి ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం ప్రజావాణిని వినడం లేదు.. ఢిల్లీవాణినే వింటున్నారు

**పాత పద్ధతులే కొనసాగించడానికి కొత్త ప్రభుత్వం ఎందుకు ?**

**బడ్జెట్‌లో ప్రస్తావనే లేదు**

**బతుకమ్మ చీరల పంపిణీ కొనసాగిస్తారా?**

**ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ ను తిట్టడం మానేసి కోతలు లేని విద్యుత్తును పంపిణీ చేయాలని సవాలు చేశారు**

**: ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్,**

ఆరు గ్యారెంటీల అమలుకు ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయలేదని, బడ్జెట్‌లో మొత్తం ఆత్మస్తుతి, పరనిందలే ఉన్నాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజావాణిని వినడం లేదు..ఢిల్లీవాణినే వింటున్నారు. ప్రజావాణికి ఒక్క రోజే హాజరైన సీఎం వారానికి 2 సార్లు ఢిల్లీకి పయనమవుతున్నారని ఎద్దేశా చేశారు. పాత పద్ధతులే కొనసాగించడానికి కొత్త ప్రభుత్వం ఎందుకు ? అని ప్రశ్నించారు. 2024-25 మధ్యంతర బడ్జెట్ పై బుధవారం శాసన మండలిలో జరిగిన చర్చలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొని మాట్లాడారు. కౌన్సిల్ ప్రతిష్టను, గౌరవ మర్యాదలను భంగపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాము సభను స్థంభింపజేసినా ప్రభుత్వం స్పందించక పోవడం దురదృష్టకరమన్నారు. ఆ వ్యాఖ్యలు ఎందుకు చేశారో ముఖ్యమంత్రి చెప్పాలని కోరారు.

**బడ్జెట్‌లో ప్రస్తావనే లేదు**

రానున్న ఐదేళ్లకు పునాది వేసే బడ్జెట్‌లో మొదటి ఏడాదే ప్రజలకు ఏం చేస్తారో ప్రభుత్వం చెప్ప లేకపోయిందని తప్పుబట్టారు. గత ప్రభుత్వంపై నిందలు వేయడం తప్పా ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో బడ్జెట్ లో చెప్పలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీల అమలుపై ఎక్కడా చెప్పలేదని వివరించారు. ఆరు గ్యారెంటీలు ఖురాన్, బైబిల్, భగవద్గీత అని ఎన్నికల సమయంలో పదేపదే ముఖ్యమంత్రి ప్రచారం చేశారని, కానీ ఆ గ్యారెంటీల్లో 10 శాతం అంశాలు కూడా బడ్జెట్ లో ప్రస్తావన లేకపోవడం బాధాకర మన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రకు తెలంగా ణ బస్సును పంపించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఖర్చు కోసం తెలంగాణ ఏటీఎంగా మారిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ఒక్క నిమిషం కూడా కరెంటు పోలేదని, ఇప్పుడు హైదరాబాద్ లోనే రోజుకు 3-4 గంటలు కరెంటు పోతుంటే పారిశ్రామికవేత్తలు పారిపోతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రతిష్ట దిగజారిపోతున్నదని మండిపడ్డారు. గత రెండు నెలల్లో సాంఘీక సంక్షేమ హాస్టళ్లలో ముగ్గురు ఆడబిడ్డలను ఆత్మహత్య చేసుకుంటే స్పందించడానికి సీఎంకు తీరిక లేదా అని నిలదీశారు.

**బతుకమ్మ చీరల పంపిణీ కొనసాగిస్తారా?**

బడ్జెట్ లో ఆరు గ్యారెంటీలు అమలు చేయాలంటే దాదాపు రూ. కోటి 36 లక్షల కోట్లు అవరమవుతాయని అంచనా అని, కానీ ప్రభుత్వం ఈ బడ్జెట్ లో కేవలం రూ. 53 వేల కోట్లు మాత్రమే అవసరమవుతాయని ప్రభుత్వం చెప్పిందని వివరించారు. వికలాంగులకు కూడా బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.

# భాషపై రగడ

**నల్గొండ సభలో కేసీఆర్ భాష అభ్యంతరకరం**

**"కాళేశ్వరం ఏం పీకనీకి పొయ్యారు" అనడం సబబా అంటూ ఫైర్**

**కాళేశ్వరంపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్**

**సభకు రాకుండా కేసీఆర్ పారిపోయారు**

**'భాషపై రగడ'.. హాట్‌హాట్‌గా తెలంగాణ అసెంబ్లీ**

**సీఎం రేవంత్ రెడ్డి**




**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

అధికార, ప్రతిపక్ష సభ్యుల సవాళ్ల ప్రతిసవాళ్లతో తెలంగాణ అసెంబ్లీ హాట్‌హాట్‌గా నడుస్తోంది. (మంగళవారం) నల్గొండ సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడిన భాషపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ అధినేతకు సవాళు విసిరారు. నల్గొండ సభలో కేసీఆర్ భాష అభ్యంతరకరమని ముఖ్యమంత్రి మండిపడ్డారు. సీఎంను ఉద్దేశించి "కాళేశ్వరం ఏం పీకనీకి పొయ్యారు" అనడం సబబా అంటూ ఫైర్ అయ్యారు. కాళేశ్వరంపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. సభకు రాకుండా కేసీఆర్ పారిపోయారు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అయితే ముఖ్యంత్రి రేవంత్ భాషపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభ్యంతరం తెలిపారు. సీఎంగా నిండు సభలో మట్లదకూడని భాష మాట్లాడటం సబబు కాదు అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.

**సచ్చిన పామును ఎవరైనా చంపుతారా?: సీఎం రేవంత్**

"కేసీఆర్ నిన్న మాట్లాడిన భాషపై చర్చ చేద్దామా?. కాళేశ్వరం, గోదావరి జలాలపై చర్చకు మేం సిద్ధం. రేపు సాయంత్రం వరకైనా సమయం ఇస్తున్నాం. కేసీఆర్ సభకి వచ్చి చర్చలో పాల్గొనాలి. కేసీఆర్‌కు నిజాయితీ ఉంటే సభకి వచ్చి చర్చ చేయాలి. సచ్చిన పామును ఎవరైనా చంపుతారా? కేసీఆర్ పారిపోయి ఫామ్ హౌజ్‌లో దాకున్నారు. కేసీఆర్ నిన్న మాట్లాడింది ఏం భాష? ముఖ్యమంత్రిని పట్టుకొని ఏం పీకడానికి వెళ్ళాడు అని అంటారా? మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్ పాంటు లాగారు. ఇక జనం కేసీఆర్ చొక్కా కూడా లాగేస్తారు. సభకి రావాల్సిన నాయకుడు సభకి రాకుండా ముఖ్యమంత్రిని తిడుతాడా?. మా ప్రభుత్వమే తప్పు చేసినట్టు గత ప్రభుత్వ మాట్లాడుతున్నారు. ప్రాజెక్టు కోసం ఖర్చు పెట్టిన డబ్బులు వృధా అయ్యాయి" అంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

**మేము సిద్ధమే: కడియం శ్రీహరి**

అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ...సీఎం రేవంత్ భాషపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కాళేశ్వరం, గోదావరి జలాలపై శ్వేత పత్రం విడుదల చేస్తే చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. సీఎం భాష పట్ల తమకు అభ్యంతరం ఉందన్నారు. సీఎంగా నిండు సభలో మట్లదకూడని భాష మాట్లాడటం సబబు కాదన్నారు. సీఎం గౌరవాన్ని కాపాడుకోవాలని హితవుపలికారు. సీఎం... రాజగోపాల్ రెడ్డిలా మాట్లాడకూడదన్నారు. కాంగ్రెస్ పార్టీలో చీడ పురుగు రాజగోపాల్ రెడ్డి అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్‌ను చీట్ చేసింది రాజగోపాల్ రెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు.

# కంచెర గాడిదలకు అధికారం ఇక కలే..

## కేసీఆర్‌పై సీఎం రేవంత్ ఆగ్రహం

**హైదరాబాద్,**

గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించలేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఎల్బీ స్టేడియంలో పోలీస్ కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నిరుద్యోగులను ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నుంచి బయట పడేయాలనే తమ ప్రయత్నమని చెప్పారు. తమ కుటుంబం 4 కోట్ల తెలంగాణ ప్రజలు అని.. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించే బాధ్యత తీసుకున్నామని తెలిపారు. న్యాయపరమైన చిక్కులు తొలగించి నియామక పత్రాలు అందిస్తున్నామని చెప్పారు. 13,444 మంది ఉద్యోగులకు ఈరోజు నియామక పత్రాలు అందిస్తున్నామన్నారు. గత 15 రోజుల్లో కానిస్టేబుళ్లకు నియామకపత్రాలు అందిస్తే. కేసీఆర్ తన బంధువులకు, కుటుంబ సభ్యులకు పదవులు లేకపోతే వంద రోజులు కూడా ఆగలేకపోయారు. కానీ కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న నిరుద్యోగుల గురించి ఆలోచించలేదు. తెలంగాణ సమాజం నిన్ను బహిష్కరించిందని ఇప్పటికైనా మీకు అర్థం కాలేదా కేసీఆర్.. ప్రజలు బండకేసి కొట్టారని ఇప్పటికైనా తెలుసుకోండి.. నిన్న నల్లగొండ వెళ్లి కేసీఆర్ బీరాలు పలుకుతుండు...పాలిచ్చే బర్రెను కాదని ప్రజలు దున్నపోతును తెచ్చుకున్నారని అంటుండు.. ప్రజలు కంచెర గాడిదను ఇంటికి పంపి రేసుగుర్రాన్ని తెచ్చుకున్నారు.. ఏ రేసుకు వెళ్లినా గుర్రాలదే గెలుపు... కంచెర గాడిదలకు అధికారం ఇక కలగానే మిగులుతుంది. నన్ను చంపుతారా అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటుండు... చచ్చిన పామును ఎవరైనా చంపుతారా. కేసీఆర్ నీ పని అయిపోయింది.. ఖేల్ ఖతం దుఖాన్ బంద్.. ఏ తప్పు లేకుండా.. ఎవరికి నష్టం జరగకుండా 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం.. పదేళ్లు నియామకాలు లేకపోవడంతో నిరుద్యోగులు నష్టపోతారని వయస్సును 44 నుంచి 46 ఏళ్లకు పెంచాం. మీ ఆశీర్వాదం ఉంటే పదేళ్లు కాదు 20ఏళ్లు ప్రజా ప్రభుత్వం ఉంటుంది.. కేసీఆర్‌కు సూటిగా సవాల్ విసురుతున్నా.. పదేళ్లు వెంట్రుక కూడా పీకలేవ్.. గత పదేళ్లలో కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టి మనకు రావాల్సిన నీటిని రాకుండా చేశారు. కేసీఆర్ సంతకం తెలంగాణ రైతులకు



బీఆర్ఎస్ ప్రభుత్వం వేసిన చిక్కుముడులను ఒక్కొక్కటిగా తొలగించుకుంటూ ముందుకు వెళ్తున్నామని వివరించారు. నర్సింగ్ ఆఫీసర్స్, సింగరేణి ఉద్యోగాల్లో చిక్కుముడులు విప్పి నియామకాలు పూర్తి చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**చచ్చిన పామును ఎవరైనా చంపుతారా..?**

"ఈ వేదికగా చెబుతున్నా.. మీ రేవంతన్నగా నిరుద్యోగ యువకులకు నేను అండగా ఉంటా.. ఈ ప్రభుత్వం మీది.. ఇది పేదల ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం. నేను మాట ఇచ్చినట్టుగానే గుదిబండగా మారింది. ఒక్క సంతకంతో కేసీఆర్ తెలంగాణకు మరణశాసనం రాశారు. అది మేడిగడ్డ కాదు.. మేడిపండు.. పొట్ట విప్పితే పురుగులు బయటపడతాయనే నల్లగొండలో సభ పెట్టారు. తెలంగాణను కబలించడానికి గంజాయి, డ్రగ్స్ ముఠాలు తిరుగుతున్నాయి.. గంజాయి ముఠాను కూకటివేళ్లతో పెకిలించాల్సిన బాధ్యత మీపై ఉంది. తెలంగాణ యువతను నిర్వీర్యం చేసే గంజాయి, డ్రగ్స్ ముఠాలు రాష్ట్రంలో ఉండకూడదు" అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

# శ్రీ త్రిశక్తి ఆలయ పదవ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**వనస్థలిపురం ,అక్షిత ప్రతినిధి**

బుధవారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్. పరిధిలోని హరిహరపురం శ్రీ త్రిశక్తి ఆలయ 10వ వార్షికోత్సవ వేడుకలలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కవిత హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ నారాయణరెడ్డి, ట్రెజరర్ రవీందర్ కుమార్, కాలనీ గౌరవాధ్యక్షులు శంకరయ్య గౌడ్, మురళీకృష్ణ, రంగనా థం మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవో కు సన్మానం



**కోడంగల్,అక్షిత ప్రతినిధి :**

కోడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండల నూతన ఎంపీడీవో గా పదవి బాధ్యతలు చేపట్టిన జి విజయ లక్ష్మి దౌల్తాబాద్ మండల ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ మరియు వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధిలో ఎంపీడీవో పాత్ర చాలా కీలకమని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవీందర్ ఏ ఈ శివకుమార్ మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల భవనస్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టడానికి పర్మిషన్లు ఇవ్వద్దు - యుటిఎఫ్ మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోఎస్బిఐ బ్యాంకు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టడానికి పర్మిషన్ ఇవ్వవద్దని నాంపల్లి మండల ఉద్యోగ ఉపాధ్యాయులు బుధవారం గ్రామపంచాయతీ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు చందాలు వేసుకొని 360 గజాల భూమిని నాంపల్లి మండల కేంద్రంలోని ఎస్బిఐ కి ఎదురుగా కొనుగోలు చేశారని ఇట్టి భూమిని గ్రంథాలయ నిర్మాణం




కోసం గ్రామపంచాయతీకి అప్పజెప్పారు కానీ ఆ స్థలంలో గ్రంథాలయం నిర్మించలేదు. ఇదే అదునుగా భావించి దళారులు కుమ్మకై రికార్డులు తారుమారు చేసి అట్టి భూమిని వేరే వాళ్లకు అమ్మినట్లుగా తాము కొన్నట్లుగా దొంగ కాగితాలను సృష్టించి నిర్మాణాలు చేపట్టారు. ఏకంగా నాలా పర్మిషన్లు కూడా తెచ్చుకున్నారుఇటీవల టీచర్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి స్థలాన్ని పరిశీలించి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు.స్థలంపై ఇప్పటికి ఎన్నోసార్లు ప్రింట్,ఎలక్ట్రాన్, మీడియాలలో కథనాలు వస్తున్నప్పటికీ అధికారులు మాత్రం అవేవీ పట్టించుకోకుండా నాలా పర్మిషన్ ఇచ్చారు కాబట్టి వారిపైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ నుంచి ఆ స్థలంలో నిర్మాణాలకు ఎలాంటి పర్మిషన్స్ ఇవ్వవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తి కృష్ణారెడ్డి, పంతంగి విట్టల్ కుమార్, కురుపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నియామక ఉత్తర్వులు అందుకునేందుకు హైదరాబాద్‌కు వెళ్ళిన ట్రైనీ కానిస్టేబుళ్ళు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా నియామక ఉత్తర్వులు అందుకునేందుకు ట్రైనీ కానిస్టేబుళ్ళు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముందు ట్రైనీ కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులకు అభినందనలు తెలియజేసి పచ్చ జెండా ఊపి ట్రైనీ కానిస్టేబుళ్లను బస్సుల్లో హైదరాబాద్ కు తరలించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చట్టాన్ని పరిరక్షించే అధికారులుగా పోలీస్ శాఖలో అడిగిడుతున్నారు. నేటి నుండి మీకు క్రమశిక్షణ కూడా జీవితం ఆలపడుతుందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు చెందిన 982 మంది అభ్యర్థులు వున్నారని. ఈ. ఇందులో సివిల్, ఏ. ఆర్,



స్పెషల్ పోలీస్, ఎక్సైజ్, జైలు వార్డర్స్, పోలీస్ ఐటీ కమ్యూనికేషన్ లకు చెందిన వారు వున్నారని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. వరంగల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడంతో పాటు ప్రజలకు నిరంతరం సేవలందించాలని, విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకోవాలని



తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ అడిషనల్ కలెక్టర్లు అశ్వనీ తానాజీ వాకిడి, రాధికాగుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్ల, అదనపు డీసీపీ సంజీవ్, ఏసీపీలు సురేంద్ర,అనంతయ్య,ఆర్. ఐలు స్పర్జన్, శ్రీధర్ తో పాటు లైజనింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా జంబవ మహాసేన



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం నీరునెముల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ గతవారం మరణించిన నోముల లింగమ్మ (85) కుటుంబానికి అండగా నిలబడి 13200 ఆర్థిక సహాయాన్ని అందజేసిన జాంబవ మహాసేన కమిటీ, అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఎల్లవేళలా అండగా నిలుస్తామని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో జాంబవ మహాసేన కమిటీ సభ్యులు నోముల యాదగిరి, నోముల ప్రవీణ్, నోముల శంకరయ్య, సుదర్శన్, నోముల వంశీ, చిప్పలపల్లి రవి, నోముల లింగయ్య, నోముల నరసింహ, చిప్పలపల్లి లక్ష్మయ్య, నోముల ప్రతాప, నోముల శంకరయ్య, నోముల కృష్ణ, నోముల రాములు, నోముల పెద్ద రాములు, నోముల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ ఏసీపీ గా బాధ్యతలు చేపట్టిన దేవేందర్ రెడ్డి



**వరంగల్ ,అక్షిత బ్యూరో:**

జనగామ డివిజనల్ ఏసీపీ విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు హనుమకొండ డివిజనల్ ఏసీపీ గా భాధ్యతలు చేపట్టిన దేవేందర్ రెడ్డి బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో మర్యాదపూర్వకంగా కల్సుకొని పూల మొక్కను అందజేశారు.

## దుండిగల్ మండల తహసీల్దార్ సయ్యద్ మతిన్..



దుండిగల్,గండిమైసమ్మ మండల తహసీల్దార్ గా సయ్యద్ మతిన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు,దుండిగల్, గండిమైసమ్మ మండల తహసీల్దార్. విధులు నిర్వహిహించిన టి.సుచరిత కాప్రా మండలం కు బదిలీకావడంతో ఆమె స్థానంలో కాప్రా మండల తహసీల్దార్ గా విధులు నిర్వహించిన సయ్యద్ మతిన్ దుండిగల్,గండిమైసమ్మ మండల తహసీల్దార్ బదిలీ అయ్యారు ఈ మేరకు ఆయన బుధవారం బాధ్యతలు చేపట్టారు..

## స్మార్ట్ కిడ్జ్ లో వేడుకగా వసంత పంచమి

**ఖమ్మం/అక్షిత బ్యరో :**

ఖమ్మం నగరం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం వసంత పంచమి వేడుకలు సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు సరస్వతి పూజలో పాల్గొన్నారు. వేద పండితులు ప్రత్యేకంగా అమ్మవారికి సాంప్రదాయ సిద్ధంగా వేదమంత్రోచ్ఛారణతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో నివేదన సమర్పించిన అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని జరిపారు.




పాఠశాల విద్యార్థులందరూ సరస్వతీ మాతకు మొక్కులు చెల్లించి తమకు విద్యాబుద్ధులతో అగ్ర భాగాన నిలిచేలా దీవెనలు ఇవ్వాలని ప్రార్థించారు. విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య లు పుస్తకాలు పెన్నులను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ వసంతకాలగమనంలో వసంత పంచమికి ప్రత్యేక స్థానం ఉన్నదని ఈ పుణ్య తిథి రోజున విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం సరస్వతీ పూజలు నిర్వహించడం తదితర దైవకార్యాలు శుభాలను కలుగజేస్తాయని తెలిపారు. విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేయడం కోసం పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. డా, జన్ను పరంజ్యోతి



రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్లతో పాటు స్క్రీనింగ్ టెస్ట్,




**వరంగల్,అక్షిత బ్యూరో:**

నగరంలోని దేశాయిపేట రోడ్‌లో గల ఒయాసిస్ పబ్లిక్ స్కూల్‌లో జన్ను పరంజ్యోతి ఫౌండేషన్, మన అమెరికా తెలుగు సంఘం (మాట) సంయుక్త నిర్వహణలో ఉచిత వైద్య క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ శిబిరం ప్రారంభోత్సవానికి రాష్ట్ర అటవి, పర్యాటక, దేవాదాయ శాఖా మాత్యులు కొండా సురేఖ జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికి, సమాంతరంగా రోగాలు కూడా అధికమవుతున్నాయనీ. అందులోనూ క్యాన్సర్ వ్యాధులు చాపకింద నిరులా వ్యాపిస్తున్నాయని, క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నా వ్యాధిగ్రస్తుల సంఖ్య మాత్రం తగ్గడం లేదని తెలిపారు. సమాజంలో వివిధ చెడు అలవాట్లతో ఐదు రకాల క్యాన్సర్లు ప్రాణంతకరంగా మారుతున్నాయని తల, మెడ, ఊపిరితిత్తుల క్యాన్సర్లు పురుషుల్లో సాధరణమైపోయాయని, సర్వేకల్, బ్రెస్ట్ క్యాన్సర్ మహిళల్లో రోజు రోజుకు పెరుగుతూ ఆడవారిని కబలిస్తున్నాయని అన్నారు. వీటి బారిన పడకుండా ఉండాలంటే చాలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరు క్యాన్సర్ గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ ప్రాణాంతకమైన వ్యాధులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని, ప్రతి తొమ్మిది మందిలో ఒకరికి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కొన్ని సార్లు జన్యు పరంగాను, ఆహారపు అలవాట్లు, జీవనశ్శైలి సరిగా లేకపోవడం వల్లనూ, ధూమపానం, మద్యపానం, తదితర కారణాల వలన క్యాన్సర్స్ వ్యాధి వస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ ఉచిత వైద్య క్యాన్సర్ నిర్ధారణ శిబిరంలో పరీక్షలు చేయించుకోవాల్సిందిగా పరంజ్యోతి కోరారు. ఈ శిబిరంలో ఎక్స్‌రే, బి.పి., షుగర్, రక్త పరీక్ష మొదల్కైన పరీక్షలు చేయబడతాయని ఆయన తెలిపారు. దీనితో పాటు ప్రముఖ వైద్యులచే వైద్య సలహాలు, సూచనలు పొందవచ్చని తెలిపారు. బన్ను ఆరోగ్యదా సేవా సంస్థ సహకారం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సదావకాశాన్ని వరంగల్ పట్టణ, ఉమ్మడి జిల్లా ప్రజలందరు వినియోగించుకోవాల్సిందిగా పరంజ్యోతి కోరారు. ఈ సమావేశంలో మాటా వ్యవస్థాపక సలహాదారులు ప్రదీప్ సామల పాల్గొని మాటా ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు, వైద్య శిబిరాల నిర్వహణలో తమకు సహకరించి ప్రోత్సాహాన్నిస్తున్న ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులు సహకరించాలన్నారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాటాలు

### సిఐటియు కాశిబుగ్గ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ సభ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఏనుమాముల మార్కెట్ నుండి అక్కెనపల్లి యాదగిరి సిఐటి యు కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాసు మాధవి సిఐటియు రాష్ట్ర నాయకురాలు పాల్గొని ప్రసంగిస్తూ కార్మిక హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వం విధానాలను నిరసిస్తూ ఉద్యమాలు చేస్తామని డిమాండ్ చేశారు గత తొమ్మిది సంవత్సరాల కాలంలో దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం సంవత్సరాల తరబడి సాధించు కున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలు గు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చారు వెంటనే రద్దు చేసి కార్మికులు పోరాటా లు చేసి సాధించుకున్న కార్మిక చట్టా లను అమలు చేయాలని కనీస వేతనాలు 26 వేల రూపాయ లు ఇవ్వాలని ఉపాధి అవకాశాలు కల్పించాలని 8 గంటల పని విధానము అమలు చేయాలని ఫిబ్రవరి 16న కార్మిక కర్షక దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సిఐటియు ర్యాలీకి మద్దతుగా సిపిఎం కాశిబుగ్గ




ఏరియా కార్యదర్శి ఎండి బషీర్ మాట్లాడుతూ కార్మికులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని సిఐటియు చేస్తున్న పోరాటాలకు సిపిఎం పార్టీ నుండి మద్దతు తెలుపుతున్నట్లు తెలియజేశారు ఫిబ్రవరి 16 న సమ్మెను జయప్రదం చేయాలని కోరారుఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్న సిఐటియు కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి మాట్లాడుతూ ఏనుమాముల మార్కెట్ చుట్టు పక్కల చిన్న చిన్న పరిశ్రమలలో వేలాది మంది కార్మికులు హమాలీలు గుమస్తాలు మిర్చి కళ్ళల్లో పనిచేస్తున్న మహిళలు ఇతర చిన్న షాపు లలో పనిచేసేవారు బిల్డింగ్ వర్కర్లు బీడీ వర్కర్లు ఆశా మున్సిపల్ కార్మికులు మొత్తం కార్మికుల హక్కుల కోసం దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయడానికి స్వచ్ఛందంగా అందరు కార్మికులు ఫిబ్రవరి 16న సమ్మెలో పాల్గొనాలని కోరారు .ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం ల నాయకులు రవిరాకుల ప్రసంగి చిలువేరు సుస్మిత జన్ను ప్రవీణ్ జన్ను చిట్టి ఏనుగంటి రాజలింగం సంగం శ్రీనివాస్ ఎస్కే పాషా జనగాం నాగరాజు కంది రవి లడే శివాజీ గౌస్ పాషా మంజుల ఉమా అనిత సమ్మక్క ఎర్రం రాజు గడ్డం రమేష్ పాల్గొన్నారు.

## నేలకొండపల్లి ఎంపిడివోగా ఎర్రయ్య భాధ్యతలు స్వీకరణ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ఎంపిడివో గా మర్రి ఎర్రయ్య భాధ్యతలు స్వీకరించారు.పార్లమెంట్ ఎన్నికల సంధర్భంగా జరిగిన బదిలీల్లో ఇక్కడ పనిచేసిన జమలా రెడ్డి భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలానికి బదిలీ కాగా సూర్యాపేట జిల్లా



మఠంపల్లి మండలం నుండి బదిలిలో నేలకొండపల్లి ఎంపిడివోగా భాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్బంగా మండల పరిషత్తు అధికారులు పంచాయితీ కార్యధర్శులు వివిధ పార్టీల మండల నాయకులు శు భాకాంక్షలు తెలిపారు.

## 16న దేశ వ్యాప్త గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయండి

### మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశం వరంగల్ జిల్లా లోని 25వ డివిజన్ ధ్రువ కళాశాల లోని సమావేశం నిర్వహించారు. ఈ నెల 16 న ఎస్కేఎం ఆధ్వర్యంలో జరిగే గ్రామీణ బంద్ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ కార్మికులు, కర్షకులు, కోట్లాది ప్రజానీకం సిద్ధమవుతున్నారు కార్మిక, రైతు, ప్రజానుకూల ప్రత్యామ్నాయ విధానాలను కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్ ఈనెల 16న దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పూర్తి మద్దతు తెలపడం జరిగింది ఆరోజు విద్యార్థులతో నిరసన ప్రదర్శనలు చేయాలని నిర్ణయం. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి ల్యాదాల్ల శరత్, కార్యదర్శి ప్రశాంత్ జిల్లా నాయకులు జిల్లా సహాయ కార్యదర్శి బుస శివ జిల్లా నాయకులు భరత్ విజయ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దాడిచేసినవారిపై కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ శాంతినగర్ బిషప్ దుర్గం ప్రభాకర్ నివాసంలో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం జన్వాడ గ్రామంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకుడు తలారి మైసయ్య నాయకత్వంలో,కుమ్మరి శ్రీను, మోత్కూపల్లి శ్రీను,నీలకంటి గోపాల్,నర్సింహా లతోపాటు ఆర్.యస్. యస్.మరియు వి. హెచ్. పి. మతోన్మాద గూండాలు ఆ గ్రామంలో ఉన్నటువంటి మెథడిస్టు చర్చ్ పై గత రాత్రి దాడి చేసి చర్చిని ధ్వంసం చేస్తూ, అక్కడితో ఆగకుండా చర్చ్ లోపల క్రైస్తవులు తలుపులు వేసుకొని భయంతో దాసుకున్న వారిని కూడా ఓదలకుండా తలుపులు పగలగొట్టి వారిపై, అలాగే అక్కడున్నటువంటి దళితులపైన మాదిగ లంజోడుకులారా అనీ అమ్మ నా భూతులు తిడుతూ జై శ్రీరామ్ అంటూ నినాదాలతో ఇనుప రాడ్లతో, కర్రలతో,రాళ్ళ తో, ఇటుకలతో దాడి చేసి దాదాపు 25 నుండి 30 మంది కీ పైగా కాళ్ళు చేతులు, తలలు పగలగొట్టినారని, అందులో ముగ్గిరి పరిస్థితి విషమం గా ఉందని రాత్రి భయంకరమైన రాక్షస దాడిగా తెలుస్తున్నదనీ అన్నారు దాడికి పాల్పడిన వారు అగ్రకులస్తులు కావడం తో, ఆర్థిక భలం ఉండటంతో ఇప్పటివరకు కేసులు నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కావున ఎంతటివరైనా దాడికి పాల్పడిన వారిపై హత్య యత్నం మరియు యస్సి. ఎస్టీ.ఎట్రాసిటీ కేసుల తో పాటు నాన్ బేయిలబుల్ కేసులు పెట్టి,ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చట్ట పరమైన చర్యలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలనీ, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించలని, ద్వాంసం అయినా చర్చ్ నీ తిరిగి




నిర్మించాలని, చర్చ్ కీ మరియు క్రైస్తవులకు రక్షణ కల్పించాలని,ఇప్పటి వరకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కు స్పందించకపోవడం చాలా బాధాకరం అనీ సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు.ఇప్పటి కైనా ముఖ్య మంత్రి స్పందించి మత సమరస్యతను కాపాడి, మరో మణిపూర్ ల కాకముందే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,లేని పక్షం లో రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవులు శాంతియుత నిరసన మరియు ధర్నాకు పిలుపు నివ్వనున్నట్లు తెలిపారు.ఈ సందర్బంగా సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ రెవ. ఇంజమూరి గాబ్రియేల్ మాట్లాడుతూ ఈ దాడిలో దాదాపు 150 నుండి 200 ల మంది పాల్గొని దాడిచేయటం ముమ్మాటికీ హెయమైన చర్య అనీ,ఈ విషయం పై సమగ్ర మైన విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సూర్యాపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు పాస్టర్ పాల్వాయి కోర్నెలి,పెన్ పహాడ్ మండల సీనియర్ పాస్టర్ నిమ్మనగోటి జీవరత్నం,రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ యల్క ప్రభాకర్,రూరల్ మండలం అధ్యక్షులు రెవ ఎర్పుల క్రిస్టోఫర్, బంజారా పాస్టర్స్ పెలోషిఫ్ సూర్యాపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు బానోత్ సుధాకర్ నాయక్, పాస్టర్ మిద్దె హెబ్రోన్ రాజు, పాస్టర్ కొమ్ము హొసన్నా,పాస్టర్ రెడ్డిపల్లి ప్రేమ్ సాగర్,నిమ్మనగోటి అబ్రాహాము,చింత సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# విద్వేష విధ్వంసం



కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముస్లిం మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని వారి నివాసాల, దుకాణాల, ప్రార్ధనా మందిరాల కూల్చివేతలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఇంతకాలం ప్రతిపక్షాలు, ప్రధానంగా వామపక్షాలు ఆందోళన చెందాయి. కాగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మత ప్రాతిపదికన బుల్డోజర్, జెసిబిలతో నిర్మాణాల కూల్చివేత దురాగతాలపై ఇంటర్నేషనల్ సంస్థ ఆమ్నెస్టీ సాక్ష్యాధారాలతో దేశం కళ్లకు కట్టింది. కూల్చివేతలపై ఆమ్నెస్టీ తయారు చేసిన రెండు నివేదికల్లోనూ బిజెపి ప్రభుత్వాల ఆటవిక న్యాయాన్ని తూర్పారబట్టింది. 'బుల్డోజర్ రాజ్'ను తీవ్రంగా నిరసించింది. తప్పుబట్టింది. బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసింది. ఆమ్నెస్టీ ఉత్తినే ఎక్కడో కూర్చొని నివేదికలు తయారు చేయలేదు. సంఘటనా ప్రదేశాలను సందర్శించింది. ప్రభుత్వ బుల్డోజర్ల కింద ఆస్తులను కోల్పోయిన వందలాది బాధితుల, న్యాయ నిపుణుల, మత పెద్దల, పాత్రికేయుల నుంచి సమాచారం సేకరించింది. వీడియోలను, ఫొటోలను పరిశీలించింది. దేశం వెలిగిపోతోందని, విశ్వగురు అని ప్రచారం లంకించుకున్న బిజెపి, మోడీ ఆమ్నెస్టీ చేసిన నిర్ధారణలపై ఏం సమాధానం చెబుతారు?పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)పై దేశ వ్యాప్తంగా నిరసనలు ఎగసిపడ్డాయి. ఆ సమయంలో రాజధాని ఢిల్లీలో ఆందోళనలు మిన్నంటాయి.

వాటిలో పాల్గొన్న ముస్లింలు, మద్దతుదారుల ఆస్తులను బుల్డోజర్లు, జెసిబిలు, ఇతర యంత్రాలతో కూలగొట్టిన హృదయవిదారక దృశ్యాలు నేటికీ ప్రజలు మర్చిపోలేదు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగికి 'బుల్డోజర్ బాబా' పేరు సార్ధకమైందంటే ఆ రాష్ట్రంలో విద్వేష విధ్వంస పర్వం ఎంత భయానకమో అర్థం చేసుకోవచ్చు. ఏదైనా కేసులో నేరం ఆరోపించబడిన వారి ఆస్తులను నేలమట్టం చేసి రోడ్డున పడేయడం నిత్యకృత్యమైంది. బిజెపి ఏలుబడిలోని అసోం, గుజరాత్, మధ్యప్రదేశ్‌లు యు.పి దారే పట్టాయి. ప్రభుత్వాలే చట్టాలను తుంగలో తొక్కుతున్నాయి. బాధితులకు కనీసం నోటీసులివ్వట్లేదు. కూల్చివేతల వేళ కనీసం వస్తువులను సైతం తీసుకెళ్లనీకుండా అధికారులు బలప్రయోగంతో అడ్డుకుంటున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులను రోడ్డున పడేస్తున్నారు. రాజ్యం దాడిలో వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయి. అవమానాలకు గురవుతున్నాయి. ఈ అమానుషాలకు ప్రభుత్వంలోని ముఖ్యుల ప్రోద్బలం ఉందని ఆమ్నెస్టీ తన విచారణలో కుండబద్దలు కొట్టింది. అందుకు తగ్గట్టుగానే బిజెపి నాయకులు తమ అరాచకాలను 'బుల్డోజర్ న్యాయం' అని సమర్ధించుకుంటున్నారు.ఉత్తరాఖండ్‌లో వాల్ద్వానీ నగరంలో ప్రస్తుతం చెలరేగిన అల్లర్లకు అక్కడి బిజెపి సర్కారే కారణం. రెండ్రోజుల క్రితం బల్‌భూల్‌పురాలో ప్రభుత్వ స్థలంలో కట్టారనే సాకుతో మసీదు, మదర్సాలను అధికారులు నేలమట్టం చేశారు. బాధితులు హైకోర్టును ఆశ్రయించగా, విచారణను 14కు వాయిదా వేసింది. స్టే ఇవ్వలేదన్న తప్పుడు వాదనలతో సర్కారు మసీదు, మదర్సాలపై జెసిబిలు పోనిచ్చి కూల్చిపడేసింది. అందుకు నిరసనగా లేచిన ఘర్షణలలో ఐదుగురు చనిపోయారు. నగరంలో కర్ఫ్యూ విధించారు. బుల్డోజర్లతో ఇళ్లను కూల్చడం అధికారులకు ఫ్యాషనై పోయిందని సోమవారం మధ్యప్రదేశ్ హైకోర్టు వ్యాఖ్యలు అక్కడి బిజెపి ప్రభుత్వ విధ్వంసానికి తిరుగులేని ఉదాహరణ. మొన్నటికిమొన్న అయోధ్యలో విగ్రహ ప్రతిష్ట తర్వాత ముంబయిలోని మహ్మద్ అలీ రోడ్డులో అల్లర్లు లేచాయి. అక్కడి 40 నిర్మాణాలను మహారాష్ట్ర సర్కారు కూల్చేసింది. రాజ్యాంగ మూల స్తంభాలలో లౌకికత్వం ప్రధానమైనది. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రభుత్వాలే రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడటం ఆందోళనకరం. అంతర్జాతీయ మానవహక్కుల చట్టం, అంతర్జాతీయ ఒప్పందం (ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులు) బలవంతపు, ఏకపక్ష, కక్షపూరిత, విద్వేష కూల్చివేతలకు వ్యతిరేకం. ఆ చట్టాలనూ బిజెపి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయి. ఆమ్నెస్టీ పెట్టిన గడ్డితోనైనా పాలకులు బుద్ధి తెచ్చుకుంటారా? ప్రజా ప్రతిఘటనోద్యమాలే వారిని దారికి తేవాలి.

## గోల్డ్ ఈటీఎఫ్‌లు ఆకర్షణీయం

### జనవరిలో రూ.657 కోట్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ,

గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్‌లు) జనవరి నెలల్లో భారీ మొత్తంలో పెట్టుబడుల్ని ఆకర్షించాయి. 2024 జనవరి నెలలో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో మదుపుదారులు ఒక్కసారిగా రూ.657 కోట్లు ఇన్వెస్ట్‌చేసినట్టు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (యాంఫి) తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అంతక్రితం 2023 డిసెంబర్‌లో ఈ పెట్టుబడులు రూ. 88.3 కోట్లే. ద్రవ్యోల్బణం పెరుగుదల, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నడుమ సురక్షిత పెట్టుబడిగా బంగారాన్ని ఎంచుకుంటున్నారని విశ్లేషకులు తెలిపారు.జనవరిలో జరిగిన పెట్టుబడులతో గోల్డ్ ఫండ్స్ నిర్వహించే ఆస్తుల విలువ డిసెంబర్‌తో పోలిస్తే రూ. 27,336 కోట్ల నుంచి రూ.27,778 కోట్లకు చేరాయి. 2023 డిసెంబర్ తొలినాళ్లలో ప్రపంచ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 2,100 డాలర్లస్థాయిని దాటిన తర్వాత క్రమేపీ తగ్గుతూ వస్తున్నది. రూపాయిల్లో బంగారం గత ఏడాదికాలంగా మంచి రాబడులే ఇచ్చినప్పటికీ, ఈక్విటీలతో పోలిస్తే తక్కువేనని మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ఇండియా అనలిస్ట్ మెల్విన్ శాంటారిటా చెప్పారు. ఈ నేపథ్యంలో వడ్డీ రేట్లు తగ్గుముఖంపడితే బంగారం జోరుగా పెరుగుతుందన్న అంచనాలతో కొంతమంది ఇన్వెస్టర్లు గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడికి మొగ్గుచూపుతున్నారని వివరించారు. 2023 మొత్తం సంవత్సరంలో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రూ.2,920 కోట్ల నిధులు తరలివచ్చాయి. 2022లో వచ్చిన పెట్టుబడులకంటే రూ.459 కోట్లు అధికంగా ఆకర్షించాయి.

గోల్డ్ ఈటీఎఫ్‌లు అంటే..

గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో యూనిట్ల రూపంలో ఇన్వెస్టర్లు మదుపు చేసే నిధుల్ని ఆ ఈటీఎఫ్‌లు తిరిగి బులియన్ మార్కెట్లో బంగారాన్ని కొని వాల్ట్‌ల్లో నిల్వ చేస్తాయి. ఈ యూనిట్లను డిజిటల్ రూపంలో ఇన్వెస్టర్ల డీమ్యాట్ ఖాతాల్లో జమచేస్తారు. లేదా కోరుకున్నవారికి పత్రంగా అందిస్తారు. ఒక యూనిట్ గోల్డ్ ఈటీఎఫ్ ఒక గ్రాము పూర్తి స్వచ్ఛతగల బంగారానికి సమానం. దేశంలో భౌతిక బంగారం ధర ఆధారంగా గోల్డ్ ఈటీఎఫ్ ట్రేడవుతుంది. ఎప్పుడు కావాలంటే ఆ సమయంలో వీటిని విక్రయించుకోవచ్చు.

600 దిగిన పసిడి ధర

అమెరికా ద్రవ్యోల్బణం అంచనాల్ని మించి పెరిగిందన్న వార్తలతో ప్రపంచ మార్కెట్లో పుత్తడి ధర హఠాత్తుగా పతనమయ్యింది. మంగళవారం రాత్రి కడపటి సమాచారం అందేసరికి స్పాట్ మార్కె ట్లో ఔన్సు బంగారం ధర 28 డాలర్ల మేర క్షీణించి 1,993 డాలర్ల వద్దకు పడిపోయింది. ఒకే రోజున ధర 1.3 శాతం మేర పతనంకావడం గత రెండు నెలల్లో ఇదే ప్రథమం. ప్రపంచ ట్రెండ్‌ను అనుసరిస్తూ దేశీయ మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో 10 గ్రాముల పుత్తడి ధర రూ.600 తగ్గి (0.96 శాతం) రూ.61,500 వద్దకు దిగింది. రూపాయి క్షీణించిన ప్రభావంతో ప్రపంచ మార్కెట్‌తో పోలిస్తే ఎంసీఎక్స్‌లో ధర తక్కువ తగ్గింది. ఆఫ్‌షోర్ మార్కెట్లో డాలరు ఇండెక్స్ 104.6 స్థాయికి పెరిగిన నేపథ్యంలో రూపాయి మారకపు విలువ 10 పైసలు పడిపోయింది.

# రిలయన్స్ 20 లక్షల కోట్లు

### రికార్డు స్థాయికి సంస్థ మార్కెట్ విలువ

### ఈ ఘనతను అందుకున్న తొలి భారతీయ లిస్టెడ్ కంపెనీ

ముంబై,

రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్‌ఐఎల్) ఖాతాలో ఓ అరుదైన ఘనత చేరింది. బిలియనీర్ ముకేశ్ అంబానీ నేతృత్వంలోని ఈ హెవీ వెయిట్ షేర్ల సంస్థ మార్కెట్ విలువ.. మంగళవారం ఏకంగా రూ.20 లక్షల కోట్లను దాటేసింది. ఇంట్రా-డే ట్రేడింగ్‌లో ఈ రికార్డు నమోదవగా, ఈ గుర్తింపును సాధించిన తొలి భారతీయ సంస్థగా ఆర్‌ఐఎల్ చరిత్రకెక్కింది. సోమవారం ముగింపుతో పోల్చితే ఒకానొక దశలో 1.88 శాతం పుంజుకొని రిలయన్స్ షేర్ విలువ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)లో రూ.2,957.80 స్థాయిని తాకింది. దీంతో సంస్థ మార్కెట్ విలువ రూ.20,01,279.72 కోట్లుగా నమోదైంది.దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన మరే భారతీయ సంస్థ మార్కెట్ విలువ కూడా ఈ స్థాయికి చేరలేదు. అయితే షేర్ విలువ మళ్లీ పడిపోవడంతో కంపెనీ మార్కెట్ విలువ కూడా దిగజారింది. చివరకు 0.90 శాతం వృద్ధితో రూ.2,928.95 వద్ద స్థిరపడింది. మార్కెట్ విలువ కూడా రూ.19,81,635. 72 కోట్లకు పరిమితమైంది. అటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) ట్రేడింగ్‌లోనూ రిలయన్స్ షేర్ విలువ ఆకట్టుకున్నది. ఒకానొక దశలో 52 వారాల గరిష్ఠాన్ని తాకుతూ 1.89 శాతం పెరిగి రూ.2,958 స్థాయికి వెళ్లింది. చివరకు 0.74 శాతం లాభంతో రూ.2,926.20 వద్ద ముగిసింది.

#### లాభాల్లో స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం కోలుకున్నాయి. సోమవారం భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు.. తిరిగి లాభాల్లోకి వచ్చాయి. బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 482.70 పాయింట్లు లేదా 0.68 శాతం పుంజుకొని 71,555.19 వద్ద ముగిసింది. ఇంట్రా-డేలో 71,662.74 పాయింట్ల గరిష్ఠాన్ని అందుకోగా.. 70,924.30 పాయింట్లు కనిష్ఠానికీ దిగజారింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ కూడా 127.20 పాయింట్లు లేదా 0.59 శాతం అందుకుని 21,700 స్థాయికి ఎగువన 21,743.25 వద్ద నిలిచింది. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, ఐటీ రంగాల షేర్లకు మదుపరుల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించింది.జనవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం దిగిరావడం కలిసొచ్చినట్టు చెప్తున్నారు. షేర్ల వారీగా చూస్తే.. సెన్సెక్స్‌లో ఐసీఐసీఐ బ్యాంక్ గరిష్ఠంగా 2.46 శాతం పెరిగింది. యాక్సిస్ బ్యాంక్, విప్రో, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు కూడా పెరిగాయి. రంగాల వారీగా.. సర్వీసెస్, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు 1.45 శాతం, 1.44 శాతం, 1.23 శాతం చొప్పున పుంజుకొన్నాయి. ఎనర్జీ, టెక్ రంగాలు కూడా 1.03 శాతం, 0.40 శాతం చొప్పున లాభపడ్డాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.18 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 0.61 శాతం మేర పెరిగాయి. ప్రధాన ఆసియా మార్కెట్లలో జపాన్, చైనా లాభాల్లో.. హాంకాంగ్ నష్టాల్లో ముగిశాయి.

#### రెండు వారాల్లో లక్ష కోట్లు

గడిచిన రెండు వారాల్లో రిలయన్స్ మార్కెట్ విలువ దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఎగబాకింది. ఈ ఆయిల్ టు టెలికం కంపెనీ.. ఇప్పటికే మార్కెట్ విలువ ప్రకారం టాప్-10 దేశీయ సంస్థల్లో అగ్రస్థానంలో కొనసాగుతున్న విషయం తెలిసిందే. రిలయన్స్ తర్వాత దేశీయ ఐటీ రంగ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఉన్నది. మూడో స్థానంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఉండగా, ఆ తర్వాత వరుసగా ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసీ), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), భారతీ ఎయిర్‌టెల్, హిందుస్థాన్ యునిలివర్ లిమిటెడ్ (హెచ్‌యూఎల్), ఐటీసీ సంస్థలున్నాయి.కాగా, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లకు పెద్ద ఎత్తున డిమాండ్ రావడంతో గత నెలే సంస్థ మార్కెట్ విలువ రూ.19.56 లక్షల కోట్లను తాకింది. కానీ నిరుడు మార్చిలో రూ.18 లక్షల కోట్ల మార్కును అధిగమించగా.. రూ.20 లక్షల కోట్లను చేరడానికి ఎంతో సమయం పట్టకపోవడం విశేషం. ఈ ఆర్థిక సంవత్సరం (2023-24) మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో రిలయన్స్ నికర లాభం 9 శాతం పెరిగి రూ.17,265 కోట్లుగా ఉన్న సంగతి విదితమే.




## పేటీఎంలో ఉద్యోగాలు


### ప్రతిభావంతులకు పెద్దపీట వేస్తామని పిలుపు

న్యూఢిల్లీ,

పేటీఎం కొత్త ఉద్యోగాలిస్తున్నది. సంస్థలో వివిధ స్థానాల్లో ఉన్న ఖాళీల భర్తీకి ఉద్యోగుల్ని తీసుకుంటున్నది. నైపుణ్యం, ప్రతిభ కలిగినవారికి పెద్దపీట వేస్తామని పేటీఎం రిక్రూట్‌మెంట్ భాగస్వామి పేజ్‌గ్రూప్ తెలిపింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ (పీపీబీఎల్)పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆంక్షల నేపథ్యంలో ఇదిప్పుడు ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. ప్రోడక్ట్, బిజినెస్ డివిజన్లలో ఉన్న వివిధ స్థాయిల్లో నియామకాలను చేపడుతున్నట్టు పేటీఎం వెబ్‌సైట్‌పై ప్రకటించారు. 'పేటీఎం బిజినెస్ కోసం అత్యుత్తమ సామర్థ్యం, అత్యంత ప్రతిభ కలిగినవారిని ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నాం. ఈ నియామకాలు ఇలాగే కొనసాగవచ్చు. ముఖ్యంగా సంస్థలో ప్రోడక్ట్, వ్యాపార విభాగాల బలోపేతంపై దృష్టి పెట్టాం. అందుకే ఈ స్థాయిల్లో ఉన్న ఖాళీల భర్తీకి తొలి ప్రాధాన్యత ఇస్తున్నాం' అని పేజ్‌గ్రూప్ ఎండీ అంకిత్ అగర్వాల అన్నారు.

#### వీడుతున్న ఉద్యోగులు?

ఆర్బీఐ ఆంక్షల నేపథ్యంలో తీవ్ర భయాందోళనకు గురవుతున్న పీపీబీఎల్ ఉద్యోగులు.. ఆ సంస్థను పెద్ద ఎత్తునే వీడుతున్నట్టు సమాచారం. ఈ క్రమంలోనే ఇటు ఖాళీల భర్తీకి, అటు మిగతా ఉద్యోగుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు ఈ రిక్రుట్‌మెంట్లు దోహదం చేస్తాయని పేటీఎం భావిస్తున్నది. పేటీఎంలో దాదాపు 30వేల ఉద్యోగులున్నట్టు అంచనా. కాగా, ఈ నెల 29 తర్వాత పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌లోని ఖాతాలు, ప్రీ-పెయిడ్ సాధనాలు, ఫాస్టాగ్స్, ఈ-వ్యాలెట్లలో కస్టమర్లు డిపాజిట్లు లేదా టాప్-అప్‌లను చేయరాదని,




బ్యాంక్ కూడా వాటిని అంగీకరించరాదని జనవరి 31న ఆర్బీఐ ఆంక్షలు పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే కొత్త కస్టమర్లను చేర్చుకోవడంపైనా బ్యాంక్‌పై ఆంక్షలుండగా, ఈ పరిమితులతో దాదాపుగా సంస్థ సేవలు నిలిచిపోయినట్టే అవుతున్నది. ఎన్నిసార్లు హెచ్చరించినా నిబంధనల అమలులో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ నిర్లక్ష్య ధోరణినే అనుసరించిందని, అందుకే ఇలా కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆర్బీఐ చెప్తున్న సంగతీ విదితమే. యాప్ ద్వారా వ్యాలెట్, యూపీఐ సేవల్ని అందిస్తున్న పేటీఎం అనుబంధ సంస్థే ఈ పీపీబీఎల్.

#### విశ్వాసాన్ని కోల్పోం

విశ్వాసాన్ని కోల్పోబోమని.. కొత్తదనం, సమర్థతకు కట్టుబడి ఉన్నామని పేటీఎం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. మా ఉద్యోగుల్లో నమ్మకం, ఉత్సాహం.. భవిష్యత్తుకు బాటలు వేస్తాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. చురుకుదనం, మార్గదర్శకత, వినూత్న స్ఫూర్తి వల్ల దేశంలోని ప్రతిభావంతులకు ఇప్పటికీ పేటీఎం అంటే మిక్కిలి ఆకర్షణీయమైన సంస్థేనని పేటీఎం రిక్రుట్‌మెంట్ అనుబంధ సంస్థ ఈఎంఏ పార్ట్‌నర్స్ ఇండియాకు చెందిన బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, టెక్నాలజీ విభాగాల సీనియర్ పార్ట్‌నర్ రీత్ భంబానీ అన్నారు.

# కృష్ణార్పణం.. మార్పుతో పరిపూర్ణం

ఏదైనా జరగాలని బలంగా కోరుకుంటే అది జరిగి తీరుతుందంటారు! 'తెలంగాణకు ప్రాణాధారమైన కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేయాలి' అని కాంగ్రెస్ పార్టీ ఏడు దశాబ్దాల కిందటనే బాగా బలంగా కోరుకుంది కాబోలు. సమయం ఎక్కువ తీసుకున్నా ఆ పార్టీ విజయవంతంగా ఆ ప్రక్రియను పూర్తి చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో సాధ్యమైనంత వరకు కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులకు గండి కొట్టింది. ఆరు దశాబ్దాల సమైక్య రాష్ట్రంలో ట్రిబ్యునళ్ల వద్ద పాలకుల తీరు%ా% తెలంగాణపై నీటి వివక్షలను చూస్తే అన్యాయం కండ్లకు కట్టినట్టుగా కనిపిస్తుంది. స్వరాష్ట్ర ఏర్పాటుతో తెలంగాణకు న్యాయపరమైన వాటా దక్కి ఒడ్డున పడుతుందనే ఆశలు చిగురించాయి. కేంద్రం పుణ్యాన ఇప్పటికీ అది అందని ద్రాక్షగానే మిగిలింది. ఈలోగా 'మార్పు' అంటూ కొలువుదీరిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ సంకల్పాన్ని పరిపూర్ణం చేసింది. తెలంగాణ రాష్ట్రాన్ని 'హస్త'గతం చేసుకున్న రెండు నెలల్లోపే కృష్ణార్పణం అంటూ కృష్ణా ప్రాజెక్టులకు నీళ్లొదిలింది. నాగార్జునసాగర్‌ను పూర్తిగా కేంద్రానికి అప్పగించడంతో 'భౌగోళికంగా' తెలంగాణ గట్టున ఉన్నా%ా% జలాలను తరలించుకుపోవడంలో ఆంధ్రప్రదేశ్ గట్టెక్కినట్లయింది. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు లేనప్పుడు సైతం గొలుసుకట్టు చెరువులతో కళకళలాడిన తెలంగాణ ప్రాంతం ఇప్పుడు అటు చెరువులు నిండే పరిస్థితిలేక ఇటు నదీజలాలు రాక%ా% రెంటికి చెడిన రేవడిలా తయారవుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

ఏదైనా ఒక వాదన చేయాలంటే అందుకు బలమైన ప్రాతిపదిక ఉండాలి. కృష్ణాజలాల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఆది నుంచి అన్యాయం చేసిందనేందుకు గట్టి పునాదులే ఉన్నాయి. 'కృష్ణా ప్రాజెక్టులను ఎవరు అప్పగించారు? ఎవరో రాసిన మినిట్స్ చూసి మాట్లాడితే ఎట్లా?' అని రెండు రోజుల కిందట అసెంబ్లీ వేదికగా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సెలవిచ్చారు. మంత్రి హోదాలో ఇలా మాట్లాడటం విడ్డూరంగానే ఉంది. ఎందుకంటే, మినిట్స్ జారీ చేసింది.. ఏపీ ప్రభుత్వమో, ప్రైవేటు సంస్థనో కాదు! సాక్షాత్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ నుంచి అధికారికంగా విడుదలైన మినిట్స్ అవి. దాన్ని 'మేం ఖాతరు చేయము' అంటే కుదురుతుందా? నిన్నటి వరకు నాగార్జునసాగర్ పూర్తిగా తెలంగాణ ప్రభుత్వ ఆధీనంలో ఉండటంతో ఇలా మొండికేసినా కేంద్రం, ఏపీ ఏమీ చేయలేకపోయాయి. కానీ, ఇప్పుడు వాళ్లకు ఆ అవసరం లేదు. ఒక కాగితాన్ని తెలంగాణ ముఖాన కొట్టి, చేయాల్సిన కార్యాన్ని నిశ్చితంగా చక్కబెడతాయి. అటు సాగర్, ఇటు శ్రీశైలం రెండు ప్రాజెక్టులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఇప్పుడు కేంద్రం చేతుల్లోనే ఉన్నాయి.ప్రతి నీటి బొట్టుకు కేంద్రం ముందు మోకరిల్లడం, కృష్ణా నదినే ఏపీ మళ్లిస్తుంటే లేఖల మీద లేఖలు రాస్తూ గగ్గోలు పెట్టడం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి. జల దోపిడీని అడ్డుకోవడం దేవుడెరుగు.. నియంత్రించేంత పట్టుగానీ, ఇతరుల జుట్టు గానీ మన చేతుల్లో లేకుండాపోయింది. పొరపాటో, తెలంగాణ గ్రహపాటో తెలియదు గానీ, తెలంగాణను నిలువునా ముంచే కొన్ని కీలకమైన 'మార్పు'లు కాంగ్రెస్ హయాంలోనే జరుగుతుంటాయి.. చరిత్రలో పదిలంగా నిలిచిపోతుంటాయి.కాంగ్రెస్–తెలంగాణ కెమిస్ట్రీ అలాంటిదేమో మరి!

### తెలంగాణ ప్రయోజనాలకు మొదటి విఘాతం

%మధ్య తరగతి కుటుంబానికి చెందిన పిలగాడు, కాస్త ఆర్థికంగా బలంగా ఉన్న కుటుంబంలోని పిల్లోడితో తిరుగుతుంటే%ా% 'ఎందుకురా! ఆ పిలగానెమ్మటి తిరుగుతవ్. వాళ్ల నాయన బాగా సంపాదించిండు. వాళ్లెట్ల తిరిగినా నడుస్తది! కానీ, మనకు నడవదు'.. అని తల్లిదండ్రులు మందలించడం గ్రామీణ వాతావరణంలో పెరిగిన మనందరం వినే ఉంటాం. కృష్ణాజలాల కేటాయింపుల్లో ఆంధ్రప్రదేశ్–తెలంగాణ బంధం కూడా ఇలాంటిదే. స్వతంత్రంగా హైదరాబాద్ స్టేట్‌లో ఉండే తెలంగాణ ప్రాంతం ఎప్పుడైతే ఆంధ్రప్రదేశ్‌తో కలిసిందో%ా% అప్పటి నుంచి కడుపు కాలినోడిది పోరాటం! కడుపు నిండినోడికి చెలగాటం అన్నట్టుగా తయారైంది. మహారాష్ట్ర, కర్ణాటక, ఉమ్మడి ఏపీల మధ్య బచావత్ ట్రిబ్యునల్ కృష్ణాజలాల పంపిణీ చేపట్టినప్పుడు ఒక దశలో స్కీం–ఏ, స్కీం–బీ అనే విధానాలను ముందుంచింది. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం స్కీం–ఏ అంటే.. ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర తమకు కేటాయించిన నికర జలాల్ని వాడుకున్న తర్వాత మిగిలిన జలాలను ఆంధ్రప్రదేశ్ వాడుకోవాలి. నీళ్లు ఎక్కువ వచ్చినా, తక్కువ వచ్చినా ఏపీ భరించాలే గానీ పేచీ పెడితే కుదరదు. ఆ రెండు రాష్ట్రాలకు కేటాయించిన నికర జలాల కంటే అదనంగా ఎంత భారీ మొత్తం వచ్చినా ఉమ్మడి ఏపీ వాడుకునే స్వేచ్ఛ ఉంటుంది. కాకపోతే హక్కు అనేది ఉండదు. స్కీం–బీ అంటే%ా% కృష్ణా నదిలో ఏ సంవత్సరంలోనైనా నీళ్లు ఎక్కువైనా, లోటులో ఉన్నా మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ (ఉమ్మడి రాష్ట్రం) పంచుకోవాలి. అంటే వర్షాభావ పరిస్థితుల్లోనూ మూడు రాష్ట్రాలు ఆ లోటును సమానంగా పంపిణీ చేసుకోవాలి. కానీ, ఆంధ్రప్రదేశ్ మాత్రం స్కీం–ఏ వైపు మాత్రమే మొగ్గు చూపింది. అంటే మహారాష్ట్ర వాడుకోగా దిగువకు వచ్చే వరదను కర్ణాటక ఆల్మట్టిలో బంధిస్తుంది. 129.72 టీఎంసీల సామర్థ్యమున్న ఆ ప్రాజెక్టు నిండిన తర్వాత 37.69 టీఎంసీలతో దిగువన ఉన్న నారాయణపూర్ నిండితే గానీ జూరాల వైపు వరద రాదు. బచావత్ సమయంలోనే కాదు%ా% బ్రిజేష్ ట్రిబ్యునల్ సమయంలోనూ ఉమ్మడి ఏపీ పాలకులు ఇదే రీతిన వ్యవహరించారు.ఆల్మట్టి ఎత్తును 519.40 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచుకోవచ్చనే అంశంపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు వాదనలు జరుగుతున్న సమయంలో కర్ణాటక ప్రభుత్వం 2009లో అప్పటి ఉమ్మడి సర్కారుకు ఒక లేఖ రాసింది. ఆల్మట్టి ఎత్తును 524.256 మీటర్లకు పెంచుకునేందుకు సహకరిస్తే%ా% 50 టీఎంసీల నీటిని నిల్వ చేసి దిగువకు వదులుతామని ఆఫర్ ఇచ్చింది. వాస్తవంగా అందుకు అంగీకరించి ఉంటే వర్షాభావం నెలకొన్నప్పుడు కచ్చితంగా కర్ణాటక కిందకు 50 టీఎంసీలను కిందకు వదిలేది. ఈ మేరకు రెండు రాష్ట్రాలు బయట మాట్లాడుకోవచ్చని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ వెసులుబాటు కూడా ఇచ్చిందని మినిట్స్‌లోనే నమోదైంది. కానీ, కర్ణాటక వదిలే 50 టీఎంసీల జలాలు.. దిగువన జూరాలకే ఎక్కువగా పరిమితం అవుతాయి. ముఖ్యంగా కృష్ణా డెల్టా దాకా వచ్చే పరిస్థితి ఉండదని అప్పటి పాలకులు దాన్ని తిరస్కరించారు.మరి.. గట్టిగా వాదనలు వినిపించి ఎత్తు పెంపునైనా అడ్డుకున్నారంటే అదీ లేదు. దీంతో బ్రిజేష్ ట్రిబ్యునల్ కర్ణాటక రాష్ట్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ప్రస్తుతం బ్రిజేష్ ట్రిబ్యునల్ అమలులో లేనందున ఆల్మట్టిలో 129.72 టీఎంసీల నిల్వకే కర్ణాటక పరిమితమైంది. ఒక్కసారి బ్రిజేష్ ట్రిబ్యునల్ అమల్లోకి వస్తే ఇంతకంటే అదనంగా వంద టీఎంసీలు అంటే 229 టీఎంసీల వరకు నిల్వ చేసుకుంటుంది. చాలా సంవత్సరాల పాటు శ్రీశైలం వరకే అరకొరగా వస్తున్న కృష్ణా జలాలు.. అదే జరిగితే చుక్క కూడా దిగువకు రావు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు తెలంగాణ ప్రయోజనాలకు ఎలా గండికొట్టారో దీని ద్వారా అర్థమవుతున్నది.

### మరింత విఘాతం కలిగించిన వైఎస్

కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఎంతసేపూ సీమాంధ్ర కోణంలోనే సాగునీటి రంగాన్ని చూడటంతో తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలుగుతూ వచ్చింది. ఈ క్రమంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో తెలంగాణ హక్కులపై రెండో అతిపెద్ద దెబ్బ పడింది. గతంలోనే కాంగ్రెస్ ముఖ్యమంత్రులు తెలుగుగంగ పేరిట శ్రీశైలం నుంచి రాయలసీమకు కృష్ణాజలాల మళ్లింపును చేపడితే.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దానిని 11 వేల క్యూసెక్కుల నుంచి 44 వేల క్యూసెక్కుల డిశ్చార్జికి పెంచారు. ఈ క్రమంలో పెన్నా బేసిన్‌లో ఏకంగా 350 టీఎంసీల నీటి నిల్వ ఉండేలా జలాశయాలు నిర్మించారు. అదే సమయంలో తెలంగాణకు పట్టుమని పది టీఎంసీల నీటి నిల్వలేని కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను ఇచ్చారు. అయితే జలయజ్ఞంలో భాగంగా ఈ ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతున్న సమయంలో ఎగువన ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు బ్రిజేష్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేశాయి. దీంతో ట్రిబ్యునల్ వెంటనే స్పందించి ప్రాజెక్టుల నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆదేశించింది. ఆ సమయంలోనే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన చర్య తెలంగాణకు శరాఘాతంగా మారింది. జలయజ్ఞం కింద కృష్ణాపై చేపడుతున్న ప్రాజెక్టులకు నికర జలాలు అడగబోమని ట్రిబ్యునల్‌కు ఒప్పంద పత్రాన్ని ఇచ్చారు. అంటే ఆయా ప్రాజెక్టులు నికరజలాల హక్కులను కోల్పోయాయన్నమాట. ఎన్నికల సమయంలో ఉచిత కరెంట్ అంశం వచ్చినప్పుడు.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమలు చేసిన ఉచిత కరెంటును కాంగ్రెస్ పార్టీ ఖాతాలో వేసుకొని గొప్పగా ప్రచారం చేసుకున్న రేవంత్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ నేతలు మరి కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం చేసిన వైఎస్ పాపాన్ని అదే కాంగ్రెస్ పార్టీ ఖాతాలో వేసుకోవాలి. కానీ, సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 4న నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాత్రం వైఎస్ తెలంగాణకు ద్రోహం చేశారని దానికి మంత్రివర్గంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు వత్తాసు పలికారంటూ బుకాయించే ప్రయత్నం చేశారు.

# తెలుగు భాషాభివృద్ధికి ఓయూ దోహదం

తెలుగు మన మాతృ భాష. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన జరుగుతున్నది. కొన్ని కేంద్ర విద్యాలయాలు, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులు తెలుగు చదవకుండానే పదో తరగతి పూర్తి చేసుకుంటున్నారు. పదో తరగతి వరకు తెలుగు తప్పనిసరి చేస్తూ ఇరు రాష్ట్రాలు ఉత్తర్వులు జారీ చేశాయి. కానీ, అది అమలుకు నోచుకోవడం లేదు. మృత భాషల జాబితాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల మాతృభాష చేరబోతున్నట్టు ఐరాస హెచ్చరించిందంటేనే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.పొరుగు రాష్ట్రాలు, ఇతర దేశాల ప్రజలకు తమ మాతృభాషపై ఎక్కువ అభిమానం ఉంటుంది. వారు ప్రతి ఒక్కరితో మాతృభాషలోనే మాట్లాడతారు. కానీ, మన దగ్గర అందుకు భిన్నమైన పరిస్థితి ఉన్నది. ఆ దిశగా ఓయూ కృషి చేస్తున్నది. అందులో భాగంగానే తెలుగు సాహిత్య మహాసభ- 2024 పేరిట ఈ నెల 15, 16, 17 తేదీల్లో మూడు రోజుల పాటు సదస్సులు నిర్వహిస్తున్నది. దేశవ్యాప్తంగా ఉన్న తెలుగు శాఖాధ్యక్షులు, ఆచార్యులు, ఉపన్యాసకులు, కళాశాలల్లోని బోధనా ఉపన్యాసకులు, పాఠశాలల్లోని తెలుగు పండితులు, తెలుగు సాహిత్యాభివృద్ధికి కృషి చేస్తున్న కవులు, కళాకారులు ఇందులో పాల్గొంటున్నారు. చర్చలు, సమావేశాలు, పత్ర సమర్పణలు, కవి సమ్మేళనాలు నిర్వహించి తెలుగు భాషకు, తెలుగు పరిశోధనకు ఒక చక్కని దశను నిర్మించనున్నారు. ఘన చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ప్రారంభమై వందేండ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న తెలుగు సాహిత్య పరిశోధన, విమర్శ, నవల, జానపద సాహిత్యం మొదలైన అనేక అంశాలపై పత్ర సమర్పణ చేస్తారు. ఆర్ట్స్ కళాశాల వేదికగా జరిగే ఈ మహాసభకు తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ సి.కాశీం కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రొఫెసర్లు ఎన్.గోపి, ఆర్.లింబాద్రి, డి.రవీందర్, తంగెడ కిషన్‌రావు తదితరులు పాల్గొంటున్నారు.తెలుగు భాషలో చదివితే ఉద్యోగాలు రావనే భ్రమ ప్రజల్లో ఉన్నది. ఆ భ్రమ నుంచి ప్రజలు బయటికి రావాల్సిన అవసరం ఉన్నది. ఆంగ్ల భాషపై అభిమానం ఉంటే తప్పు లేదు. కానీ, మాతృభాషపై మమకారం పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. తెలుగు భాషపై పట్టున్న వారు మీడియాలో రాణిస్తున్నారు. ఆకర్షణీయమైన వేతనాలు పొందుతున్నారు. తెలుగు మాధ్యమంలో చదివిన వారికి పోటీ పరీక్షల్లో గ్రేస్ మార్కులు కలపాలి. పేదలు లక్షలు పెట్టి ఆంగ్ల మాధ్యమంలో చదవలేరు, కాబట్టి వారికి జీవనోపాధి కల్పించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని కోరుతూ 'జీవనోపాధి భాష– తెలుగు' అనే అంశంపై విజ్ఞాపన పత్రాలను ప్రభుత్వానికి సమర్పించాలి.అదే సమయంలో తెలుగు భాషాభివృద్ధికి ప్రత్యక్షంగా కృషి చేస్తున్న భాషోపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల్లో పని చేస్తున్న భాషోపాధ్యాయులకు పదోన్నతులు లభించడం లేదు. తెలుగు భాషోపాధ్యాయులుగా ఉద్యోగంలో చేరి భాషోపాధ్యాయులుగానే చాలామంది పదవీ విరమణ చేయాల్సి వస్తున్నది. ఇతర ఏ



'ఇద్దరు తెలుగువారు కలిస్తే తెలుగు తప్ప అన్ని భాషలు మాట్లాడుతారు' అనే అపవాదు ఉన్నది. రష్యా, చైనా, జపాన్ తదితర దేశాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలలో మాతృభాషను నేర్చుకున్నవారికే ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం ఉంటుంది. తెలుగు భాష కళతప్పుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగు భాషాభివృద్ధికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నడుం బిగించింది. ఏండ్లుగా మహాసభలకు ఎంతో ప్రాధాన్యమున్నది. పరిశోధన రంగంలో ఓయూ తెలుగు శాఖ అద్భుతంగా రాణిస్తున్నది. ఓయూ ఆచార్యులు పరిశోధన రంగంలో ప్రతిభను చూపుతూ దేశ, విదేశాల్లో పేరు, ప్రఖ్యాతులు సంపాదిస్తున్నారు.

తెలుగు భాషాభివృద్ధి కోసం కృషి చేస్తున్న వ్యక్తులు, వ్యవస్థలు, సంస్థలు, సంఘాలు, విశ్వవిద్యాలయాలను ఒకే వేదిక మీదకు తీసుకురావడమే తెలుగు సాహిత్య మహాసభల ప్రధాన ఉద్దేశం. తద్వారా తెలుగు పరిశోధనకు ఒక దశను నిర్దేశించాలన్నదే మహాసభ లక్ష్యం.మనదేశంలోని 25 విశ్వవిద్యాలయాలకు చెందిన సుమారు 150 మంది తెలుగు శాఖ అధ్యక్షులు, ప్రొఫెసర్లు తెలుగు సాహిత్యంలోని కవిత, కథ, గేయం, పాట, శాఖలోనూ ఈ పరిస్థితి లేదు. నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు విద్యా శాఖను ఏ మంత్రికీ కేటాయించలేదు. ఉపాధ్యాయ సంఘాలు, ప్రతినిధులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులతో త్వరలో సమావేశమై సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో ఆయనతో సమావేశం కోసం ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారు. మార్చి నుంచి పదవీ విరమణలు ప్రారంభమవుతాయి. కాబట్టి సీనియర్ ఉపాధ్యాయులకు నష్టం కలగకుండా వీలైనంత త్వరగా పదోన్నతులు కల్పించాలి. ఈ మేరకు ఓయూ తెలుగు సాహిత్య మహాసభ కూడా తీర్మానం చేయాలి. తెలుగు భాష కోసం నిరంతరం కృషి చేస్తున్న భాషోపాధ్యాయులకు తెలుగు సాహిత్య మహాసభ కూడా తోడ్పాటు అందిస్తుందనే ఆశిస్తున్నాం.

# అర్హులకు అందని పీఎం కిసాన్



పీఎం కిసాన్ పథకం పేరిట కేంద్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్న విషయం తెలిసిందే. ఏటా మూడు విడతల్లో కలిపి ఒక్కో రైతు కుటుంబానికి రూ.6 వేల చొప్పున సాయం అందుతున్నది. 2019 ఫిబ్రవరిలో ఈ పథకం ప్రారంభమైంది. అయితే దీనిలో అనేక లోపాలు ఉన్నాయి.2019 ఫిబ్రవరిలోపు పట్టాదారు పాసు పుస్తకం ఉన్నవారికే ఈ పథక లబ్ధి చేకూరుతున్నది. పథకం ప్రారంభమయ్యే నాటికి పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్నవారే అర్హులనే నిబంధన వల్ల అనేకమంది రైతులు నష్టపోతున్నారు. ఆ తేదీ తర్వాత పట్టాదారు పాసు పుస్తకం పొందిన రైతులు దీనికి అనర్హులవుతున్నారు.మన రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది రైతులకు మాత్రమే ఈ నిధులు అందుతున్నాయి. దేశవ్యాప్తంగా ఈ సంఖ్య 10 కోట్ల వరకు ఉండవచ్చు. అయితే నిబంధనల్లో పేర్కొన్న తేదీ తర్వాత ఒక్క మన రాష్ట్రంలోనే సుమారు 20 లక్షల మంది రైతులు కొత్తగా పాస్ పుస్తకాలు పొందారు. దేశవ్యాప్తంగా ఈ సంఖ్య కోట్లలో ఉంటుంది. అర్హులైనప్పటికీ ఈ రైతుల నుంచి కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించడం లేదు. ఈ కారణంగా దేశవ్యాప్తంగా కోట్ల మంది రైతులు నష్టపోతున్నారు. రైతులకు శరాఘాతంగా మారిన ఈ నిబంధనను తొలగించాలి. అర్హులందరికీ పీఎం కిసాన్ సాయం అందజేయాలి. పెట్టుబడి వ్యయాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఇస్తున్న సాయం మొత్తాన్ని కూడా పెంచాలి. రైతులను ఆదుకోవాలి..

# చిరుధాన్యాల వైపు 70% జనాభా.. పెరుగుతున్న వినియోగం..

### ఎన్ఐఎన్ అధ్యయనంలో వెల్లడి

### భారత్‌లోనే 80% పంట దిగుబడులు

హైదరాబాద్ సిటీబ్యూరో,

అన్నం తింటే రక్తంలో చక్కెర.. గోధుమలతో చేసిన రొట్టెల్లో కార్బోహైడ్రేట్స్ ఎక్కువ.. ఇలా ఆహార పదార్థాల్లో పోషకాలపై జరుగుతున్న అధ్యయనాలు భోజనపు అలవాట్లను మారుస్తుండగా.. అందుకు అనుగుణంగా పంటల సాగులో కూడా మార్పులు వచ్చి సంప్రదాయక ఆహార పంటలకు మళ్లీ డిమాండ్ పెరగనుందని పోషకాహార నిపుణులు అంచనా వేస్తున్నారు.దీంతో సాధారణ ఆహార పంటలుగా ఉన్న వరి, గోధుమల కంటే అధికంగా రానున్నకాలంలో చిరుధాన్యాలు ప్రధాన ఆహారంగా మారే అవకాశం ఉందని భావిస్తున్నారు. చిరుధాన్యాల్లో ఉండే పోషక విలువలతో 70 శాతం జనాభాకు అవే ప్రధాన ఆహార వనరుగా మారుతుందని జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) అధ్యయనంలో తేలింది.



### మిల్లెట్ల వైపు 70శాతం మంది

భారతీయ ఆహార మూలాల్లో మిల్లెట్లు (చిరుధాన్యాలు)కు అత్యంత ప్రాధాన్యం ఉంది. కర్బన ఉద్గారాలను తగ్గించడంతోపాటు, మారుతున్న వాతావరణ పరిస్థితులను తట్టుకొని అధిక దిగుబడినిస్తున్నాయి. వీటి సాగుకు తక్కువ కృత్రిమ ఎరువులు వాడుతుండగా.. నిర్వహణ భారం లేకపోగా.. పుష్కలమైన పోషక విలువలను కలిగి ఉన్నాయి. దీంతో గడిచిన మూడేండ్లుగా వాటి వినియోగం క్రమంగా పెరుగుతున్నది.భవిష్యత్తుల్లో 70 శాతం మంది తమ ప్రధాన ఆహారంగా మిల్లెట్లను తీసుకునే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం కార్బొహైడ్రేట్లు, అధిక చక్కెరనిచ్చే ఆహార పదార్థాలే ఎక్కువగా ఉండగా%ొా% క్రమంగా సూక్ష్మపోషకాలు, తక్కువ పిండి పదార్థాలు, అధిక పీచు ఉండే మిల్లెట్ల వైపు జనాలు మొగ్గుచూపుతున్నారని ఎన్ఐఎన్ అధ్యయనంలో వెల్లడైంది.

### 80 శాతం ఇండియాలోనే

ఐక్యరాజ్య సమితి 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడంతో మిల్లెట్ల వినియోగంతోపాటు విస్తృతమైన పరిశోధనలకు ఆస్కారం ఏర్పడింది. పెరుగుతున్న జనాభాకు అనుగుణం గా ఆహారభద్రతను సంరక్షించేలా పంటలలో మిల్లెట్లు చేరుతున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే దశాబ్ద కాలంలో మిల్లెట్ పంటల సాగును పెంచడమే లక్ష్యంగా వ్యవసాయ పరిశోధన సంస్థలతోపాటు, భారత ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇప్పటివరకు ఆసియా దేశాల్లో సాగవుతున్న మిల్లెట్లలో 80 శాతం పంట ఇండియా నుంచే ఉత్పత్తి అవుతుండగా%ొా% ప్రపంచ దేశాలకు మిల్లెట్లను అందించే స్థాయికి భారత్ ఎదుగుతుందని నిపుణులు భావిస్తున్నారు.

# ఎర్ర ఉల్లిగడ్డ? తెల్ల ఉల్లిగడ్డ? ఆరోగ్యానికి ఏది మంచిది?

మన వంటకాలను ఉల్లిగడ్డలు లేకుండా ఊహించలేం. ఏ కూర వండినా సరే అందులో ఒక ఉల్లిగడ్డ వేయాల్సిందే. ఉల్లిపాయ వేస్తేనే కర్రీ టేస్ట్ అనిపిస్తుంది. అంతేకాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి.. అందుకే.. ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదని పెద్దలు అంటుంటారు. అయితే మన మార్కెట్‌లో ఎర్ర ఉల్లితో పాటు తెల్ల ఉల్లిగడ్డ కూడా ఎక్కువగా కనిపిస్తుంటాయి. మరి వీటిలో ఏది బెటర్? ఏ రంగు ఉల్లిపాయలు తింటే ఆరోగ్యానికి ఎక్కువ ప్రయోజనం అనే సందేహం చాలామందిలో ఉండే ఉంటుంది.మన వంటకాలను ఉల్లిగడ్డలు లేకుండా ఊహించలేం. ఏ కూర వండినా సరే అందులో ఒక ఉల్లిగడ్డ వేయాల్సిందే. ఉల్లిపాయ వేస్తేనే కర్రీ టేస్ట్ అనిపిస్తుంది. అంతేకాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి.. అందుకే.. ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదని పెద్దలు అంటుంటారు. అయితే మన మార్కెట్‌లో ఎర్ర ఉల్లితో పాటు తెల్ల ఉల్లిగడ్డ కూడా ఎక్కువగా కనిపిస్తుంటాయి. మరి వీటిలో ఏది బెటర్? ఏ రంగు ఉల్లిపాయలు తింటే ఆరోగ్యానికి ఎక్కువ ప్రయోజనం అనే సందేహం చాలామందిలో ఉండే ఉంటుంది.

2/6నిజానికి ఎర్ర ఉల్లితో పోలిస్తే తెల్ల ఉల్లిగడ్డల్లోనే ఆరోగ్యానికి మేలు చేసే గుణాలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా తెల్ల ఉల్లిగడ్డలో ఉండే విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్, ఫైటోన్యూట్రియెంట్ ఆరోగ్యానికి అంతే శ్రేయస్కరం కూడా.నిజానికి ఎర్ర ఉల్లితో పోలిస్తే తెల్ల ఉల్లిగడ్డల్లోనే ఆరోగ్యానికి మేలు చేసే గుణాలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా తెల్ల ఉల్లిగడ్డలో ఉండే విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్, ఫైటోన్యూట్రియెంట్ ఆరోగ్యానికి అంతే శ్రేయస్కరం కూడా.

3/6పచ్చిగా కానీ, ఉడికించి కానీ తెల్ల ఉల్లిగడ్డలను తీసుకోవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేసే శక్తి ఉల్లిగడ్డలకు ఉందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. తెల్ల ఉల్లిగడ్డలను ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. పచ్చిగా కానీ, ఉడికించి కానీ తెల్ల ఉల్లిగడ్డలను తీసుకోవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేసే శక్తి ఉల్లిగడ్డలకు ఉందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. తెల్ల ఉల్లిగడ్డలను ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. 4/6తెల్ల ఉల్లిలోని క్రోమియం, సల్ఫర్‌లు రక్తంలోని చక్కెర నియంత్రణకు సహాయపడతాయి. తెల్ల ఉల్లిపాయలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధుమేహాన్ని అదుపులో పెట్టవచ్చు.తెల్ల ఉల్లిలోని క్రోమియం, సల్ఫర్‌లు రక్తంలోని చక్కెర నియంత్రణకు సహాయపడతాయి. తెల్ల ఉల్లిపాయలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధుమేహాన్ని అదుపులో పెట్టవచ్చు. 5/6తెల్ల ఉల్లిలోని సల్ఫర్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కారకాలతో పోరాడుతాయి. ఒంట్లో కణితి పెరుగుదలను నిరోధించే సుగుణాలు కూడా ఇందులో ఉన్నాయి.తెల్ల ఉల్లిలోని సల్ఫర్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కారకాలతో పోరాడుతాయి. ఒంట్లో కణితి పెరుగుదలను నిరోధించే సుగుణాలు కూడా ఇందులో ఉన్నాయి. 6/6తెల్ల ఉల్లి యాంటీ ఆక్సిడెంట్స్‌ను పెంచుతుంది. ఇవి ట్రైగ్లిజరైడ్లను, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇంకా అధిక రక్తపోటును తగ్గించడానికి, రక్తం గడ్డ కట్టకుండా నిరోధించడానికి కూడా తెల్ల ఉల్లి సహాయ పడుతుంది.తెల్ల ఉల్లి యాంటీ ఆక్సిడెంట్స్‌ను పెంచుతుంది. ఇవి ట్రైగ్లిజరైడ్లను, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇంకా అధిక రక్తపోటును తగ్గించడానికి, రక్తం గడ్డ కట్టకుండా నిరోధించడానికి కూడా తెల్ల ఉల్లి సహాయ పడుతుంది.



# శాండ్‌విచ్.. జనరేషన్!

**మూడు తరాలూ ఒకే ఇంట్లో నివసిస్తున్నాయి. ఒక తరానిది సంప్రదాయ వాదం. మరో తరానిది మధ్యే మార్గం. మూడో తరానిది ఆధునిక వాదం. పాతకొత్తల మధ్య నలిగిపోయే రెండోతరానికి 'శాండ్‌విచ్ జనరేషన్' అని పేరుపెట్టారు సైకాలజిస్టులు. పెద్దతరానికి మంకుపట్టు. కొత్తతరానికి ఉడుంపట్టు. వాళ్లను ఒప్పించలేరు. వీళ్లను మెప్పించలేరు. రైలుపట్టాల మధ్య రూపాయి బిళ్లలా, రెండు బ్రెడ్ ముక్కల మధ్య మసాలా పూరణంలా.. మానసికంగా**



**నుజ్జునుజ్జు అవుతున్నది శాండ్‌విచ్ జనరేషన్.ముత్తాత కట్టించిన ఇల్లు.. సంజీవరావు దంపతులకు దేవాలయం లాంటిదే. చిన్నపాటి పగుళ్లు వచ్చినా భరించలేరు. శ్రీనివాసరావు-పావని దృష్టిలో వారసత్వంగా వచ్చిన చల్లని నీడ అది. మూడోతరానికి మాత్రం హాట్ ప్రాపర్టీ. డెవలప్‌మెంట్‌కు ఇచ్చేస్తే.. కాసులు కురుస్తాయని ఆశ. దాంతో కియా కారు కొనొచ్చు, ఫారిన్ ట్రిప్ వెళ్లొచ్చు. తండ్రి చచ్చినా అమ్మొద్దంటాడు. కొడుకేమో.. తాత చచ్చేలోపు అమ్మేస్తే లిటిగేషన్లు ఉండవని వాదిస్తాడు. మధ్యలో నలిగిపోయేది శాండ్‌విచ్ తరానికి చెందిన శ్రీనివాసరావే. అతనికి అమ్మడం ఇష్టం లేదు. అలా అని ఉన్నది ఉన్నట్టు ఉంచుకోడానికి సిద్ధంగా లేడు. రినొవేషన్ చేయిస్తే అదే పదివేలు అనుకుంటాడు.**

సామాజిక.. ఆర్థిక.. రాజకీయ.. సాంస్కృతిక..
ఒకటా రెండా.. అనేకానేక అంతరాలు. ఆ ప్రభావాలు శ్రీనివాసరావును ఒకలా ఇబ్బందిపెడితే, పావనిని ఇంకోలా ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. సాధారణంగా పుట్టిన ఏడాదిని బట్టి ఎక్స్, వై, జెడ్.. తరాలుగా విభజిస్తారు. కానీ శాండ్‌విచ్ జనరేషన్ విషయానికి వచ్చేసరికి.. పైన ఓ తరం, కింద ఓ తరం.. మధ్యలో పచ్చడైపోయే తరాన్ని ఈ పేరుతో పిలుస్తారు మానసిక నిపుణులు. పెద్దల బాగోగులు, పిల్లల పోషణ.. రెండు బాధ్యతలూ వీరివే. ఒకటో తారీఖు వచ్చేసరికి సీనియర్ తరానికి మందులు కొనాలి, జూనియర్ తరానికి పాకెట్ మనీ సర్దాలి. వాళ్ల కాశీ యాత్రకు టికెట్లు బుక్ చేయాలి. వీళ్ల థాయ్‌లాండ్ ట్రిప్‌కు డబ్బులు సమకూర్చాలి. చలికాలం రాకముందే వాళ్లకు కొత్త స్వెటర్లు, వీళ్లకు బ్రాండ్ న్యూ హుడీస్ ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయాల్సిందే.వాళ్ల ఆసుపత్రి బిల్లులు, వీళ్ల స్కూలు-కాలేజీ ఫీజులు.. శాండ్‌విచ్ నాన్న ఖాతా నుంచే వెళ్తాయి. ఇక ఇల్లాలి కష్టాలు ఇల్లాలివి. మూడు తరాలు. మూడు అభిరుచులు. ఒకరికి పథ్యం భోజనం. ఒకరికి బీపీ, షుగర్ డైట్. ఒకరికి వెయిట్‌లాస్ సలాడ్స్. కోరినవారికి కోరిన భోజనం వండిపెట్టాల్సిన బాధ్యత శాండ్‌విచ్ తరం ఇల్లాలిదే. ఈ కుటుంబాల్లో మహిళ పాత్ర.. కత్తి మీద సామే. పెద్దల విషయంలో ఆమె ఎలా వ్యవహరిస్తుంది అనేది బంధువర్గమంతా గమనిస్తూ ఉంటుంది. అప్పుడప్పుడూ పుట్టింటికి వచ్చే ఆడబిడ్డలకు సకల మర్యాదలూ చేసి, ఏ పట్టుచీరో పెట్టి పంపాల్సిన బాధ్యత ఆమెదే. ఆఫీసు, ఇల్లు.. అదనంగా బంధుగణ సేవ! ఇల్లు అద్దంలా ఉండాలని ఆరాటపడే అత్తమామలు, ఎక్కడి వస్తువులు అక్కడ పడేసే కూతుళ్లూ కొడుకులు.. మధ్యలో నరకయాతనఅనుభవించేది ఇల్లాలే.

### ఇవీ లక్షణాలు..

శాండ్‌విచ్ జనరేషన్ వయసు.. కనీసం నలభైతో మొదలై.. అరవై పైచిలుకు ఉంటుంది. తల్లిదండ్రులతోపాటు అత్తమామల బాధ్యత మోస్తున్నవారూ లేకపోలేదు. మొత్తానికి పెద్ద బరువే. ఫలితంగా ఆర్థిక ఒత్తిళ్లూ ఎక్కువే. జీతం సరిపోకపోవచ్చు. పార్ట్‌టైమ్ జాబ్ అవసరం కావచ్చు. చిన్నాచితకా వ్యాపారాలు చేయాల్సిన పరిస్థితీ ఎదురుకావచ్చు. అంతేనా? యాభై ఏళ్లనాటికి సాధించాలనుకున్న ఆర్థిక లక్ష్యాల్ని అరవై నాటికి కూడా చేరుకోకపోవచ్చు. సొంతింటి కల కలగానే మిగిలిపోవచ్చు. ఫారిన్ ట్రిప్ అసాధ్యం కావచ్చు. వజ్రాల నెక్లెస్ చేయిస్తానని ఇల్లాలికిచ్చిన మాట.. అటకెక్కిపోవచ్చు. రిటైర్మెంట్ ఫండ్.. తరచూ ఐస్‌క్రీమ్‌లా కరిగిపోతూ ఉండవచ్చు. మరోవైపు తోటివాళ్లంతా దూసుకుపోతూ ఉంటారు. రెండో ఇంటి గృహప్రవేశానికి ఇన్విటేషన్లు అందుతాయి. పొరుగింటి మీనాక్షమ్మ రవ్వలహారం చూసి శ్రీమతి భాగ్యశ్రీ నిప్పు రవ్వలా భగభగా మండిపోవచ్చు. వాలంటరీ రిటైర్మెంటు ఆలోచనల్ని పక్కనపెట్టి.. ఓ రెండేండ్లు ఎక్స్‌టెన్షన్ దొరికితే బావుండనే పరిస్థితికి వచ్చేస్తాడు శాండ్‌విచ్ తరం ప్రతినిధి.

### హఠాత్తుగా..

కొందరు పెద్ద కొడుకు హోదాలో, పెద్ద కూతురు హోదాలో జన్మతః 'శాండ్‌విచ్' అవుతారు. మరికొందరు హఠాత్తుగా ఆ చట్రంలో ఇరుక్కుపోతారు. ఇలియాస్ భాయ్ పరిస్థితే తీసుకోండి. ఇంటికి చిన్న కొడుకు. పైన ఇద్దరు అన్నయ్యలు. భార్య వైపు నుంచి కూడా బాధ్యతలు లేవు. పిల్లలు ఇప్పుడిప్పుడే చేతికొస్తున్నారు. దీంతో బిందాస్‌గా బతికేవాడు. ఆర్థిక కష్టాలే లేవు. అంతలోనే పిడుగుపాటు లాంటి వార్త. పెద్దన్న అమెరికాలోని పిల్లల దగ్గరికి వెళ్తున్నట్టు సమాచారం అందింది. కాస్ట్ కటింగ్‌లో చిన్నన్న ఉద్యోగం పోయింది. డబుల్ బెడ్‌రూమ్ నుంచి సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌కు మారిపోయాడు. దీంతో తల్లిదండ్రులు హైదరాబాద్‌లో ఉంటున్న ఇలియాస్ దగ్గరికి వచ్చేశారు. పిల్లల బెడ్‌రూమ్ పేరెంట్స్ రూమ్‌గా మారింది. నెలవారీ ఖర్చులు పెరిగాయి.మందుల బడ్జెట్ అదనం. వారానికి ఓసారైనా ఫ్యామిలీ డాక్టర్‌కు కన్సల్టేషన్ ఫీజు సమర్పించుకోవాల్సిందే. అమ్మ వైపు చుట్టాలు, నాన్న వైపు బంధువుల రాకపోకలు పెరిగాయి. కాలింగ్‌బెల్ మోగిన ప్రతిసారీ గుండె గుబేలుమంటుంది. ఎవరొస్తారో, ఎన్నాళ్లు ఉంటారో, వెళ్తూ వెళ్తూ ఏం అడుగుతారో?.. అన్నీ ప్రశ్నలే. కుటుంబసభ్యులు ఓ చోట కూర్చుని మనసారా మాట్లాడుకుని ఎన్ని రోజులైందో! ఇల్లాలికైతే క్షణం తీరికలేదు. పనిమనిషి కూడా జీతం పెంచకపోతే కష్టమంటూ సంకేతాలు పంపుతున్నది. నోరులేని పాత వాషింగ్ మెషిన్ లోడ్ ఎక్కువై మొరాయిస్తున్నది. కొత్త గీజర్ అవసరాన్ని పిల్లలు నొక్కి చెబుతున్నారు. కరెంటు బిల్లు మూడురెట్లు పెరిగింది. నెలాఖరులో చేబదుళ్లు తప్పనిసరి అయిపోతున్నాయి. ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌కు మారాల్సిన అనివార్య పరిస్థితిలో చిక్కుకున్నాడు ఇలియాస్.

### పెద్దల కష్టాలు..

కరోనా రాక్షసి మధ్యతరగతి జీవితాల్ని రాచి రంపాన పెట్టింది. ఆరోగ్యాలు దెబ్బతిన్నాయి. ఉద్యోగాలు ఎగిరిపోయాయి. ఖర్చులు పెరిగిపోయాయి. ప్రాణభయాలు అధికం అయ్యాయి. వయోధికుల ఆత్మవిశ్వాసం పూర్తిగా దెబ్బతింది. పల్లెలో అయినా సరే ఒంటరిగా ఉండటానికి ఇష్టపడటం లేదు. పిల్లల తోడు అనివార్యమని భావిస్తున్నారు. ఇరుకిరుకు జీవితమని తెలిసినా పట్టణాలకు ప్రయాణం అవుతున్నారు. భారమవుతున్నామని తెలుస్తున్నా, కొడుకూకోడళ్ల మొహాల్లో రంగులు మారుతున్న దృశ్యం స్పష్టంగా కన్పిస్తున్నా.. గమనించనట్టే ఉంటున్నారు.దిక్కులేని చావులు చూసిన చేదు అనుభవాలు ఆ ముసలి గుండెల్ని రాటుదేలేలా చేస్తున్నాయి. 'కన్నాం. పెంచాం. చదువులు చెప్పించాం. ప్రయోజకుల్ని చేశాం. చివరి రోజుల్లో నాలుగు ముద్దలు వేయలేరా?' అనే మొండిధైర్యం. నిజమే, వాళ్లకు మాత్రం ఈ కాంక్రీట్ జంగిల్ నచ్చుతుందా? ఈ ప్లాస్టిక్ పలకరింపులు ఇష్టం అవుతాయా? ఓ అనివార్యత నగరాల వైపు నడిపిస్తున్నది. ఆ మాటకొస్తే .. గ్రామాల్లోనూ శాండ్‌విచ్ జనరేషన్స్ చాలానే కనిపిస్తాయి. కాకపోతే, నగరాలతో పోలిస్తే.. మూడుతరాల మధ్య మరీ ఎక్కువ అగాధం ఉండదు. ఆస్తిపాస్తులు ఇంకా పెద్దల పేరు మీదనే ఉండటం దీనికి ఓ కారణం కావచ్చు.

### పిల్లల గొణుగుడు..

అప్పటిదాకా ఆ ఇంట్లో పిల్లలదే రాజ్యం. ఏ బ్రాండ్ టీవీ కొనాలో వాళ్లే నిర్ణయించేవారు. ఏ మాడల్ రిఫ్రిజిరేటర్ ఆర్డరు చేయాలన్నదీ వాళ్లే తీర్మానించేవారు. బ్రేక్‌ఫాస్ట్ నుంచి డిన్నర్ వరకు మెనూకు ఆమోద ముద్ర వేసేదీ వాళ్లే. ఫ్రెండ్స్ కోసం ఇంటి తలుపులు తెరిచే ఉంటాయి. ఏ బర్త్‌డే పార్టీకో వెళ్లి అర్ధరాత్రి తిరిగొచ్చినా అమ్మ అడ్డు చెప్పదు. పాకెట్ మనీ కోసం డిమాండ్ చేయొచ్చు. అయినా, దిగిరాకపోతే అలిగి అన్నం మానేసి ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేయొచ్చు. ఇదంతా సీనియర్ తరం రంగప్రవేశం చేసేవరకే. ఆ తర్వాత సీన్ మారుతుంది. ఆలస్యంగా వస్తే ప్రశ్నిస్తారు. డ్రెస్సింగ్‌లో తేడా ఉంటే హెచ్చరిస్తారు. మొండికేస్తే మొహంవాచేలా తిడతారు. 'మా రోజుల్లో అయితేనా?' అంటూ ఫ్లాష్ బ్యాకులు వినిపిస్తారు. సెల్‌ఫోన్ కబుర్లు హద్దులు దాటినా.. చాటింగ్‌లో అర్ధరాత్రి గడిచిపోయినా పొద్దున్నే క్లాసు. 'ఇదేం పెంపకం?' అంటూ అమ్మానాన్నలకు వాయింపు. క్రమంగా పెద్ద తరానికి, చిన్న తరానికి మధ్య గొడవలు మొదలవుతాయి.ఆధిపత్యపోరు అధికం అవుతుంది. ఎవరివైపు నిలబడాలో అర్థంకాక శాండ్‌విచ్ తరం ఉక్కిరిబిక్కిరి అవుతుంది. సర్దిచెప్పే ప్రయత్నం చేస్తుంది. అది అసాధ్యమని అర్థమైపోయాక.. మౌనాన్ని ఆశ్రయిస్తుంది. 'నా కొడుకు మునుపట్లా లేడు' అని కన్నీళ్లు పెట్టుకుంటారు పెద్దలు. 'డాడీకి మేమంటే ఇష్టం లేదు' అని ఏడుపు లంకించుకుంటారు పిల్లలు. కుటుంబం నిట్టనిలువునా చీలిపోతుంది. పిల్లలకేమో అమ్మానాన్నలతో కలిసి సినిమాకు వెళ్లాలనే కోరిక. ఆ నాన్న తన అమ్మానాన్నల్ని కూడా బయల్దేరమంటాడు. దీంతో పిల్లలు నిరాశకు గురవుతారు. నాన్న డాక్టర్ అపాయింట్‌మెంట్, కూతురు కూచిపూడి నృత్య ప్రదర్శన ఒకే సమయంలో ఉన్నప్పుడు.. సహజంగానే డాక్టర్ అపాయింట్‌మెంట్ వైపే మొగ్గు చూపాల్సిన పరిస్థితి. ఇలాంటి సమయంలో సీనియర్-జూనియర్ తరాల మధ్య ఏర్పడిన అగాధాన్ని పూడ్చాల్సిన బాధ్యత కూడా శాండ్‌విచ్ జనరేషన్‌దే.

### ఒత్తిడి.. ఒత్తిడి

శాండ్‌విచ్ తరంలోని భార్యాభర్తలు ఇద్దరిలో తొలి దెబ్బ భర్తమీదే పడుతుంది. అనుకోని ఖర్చులు కంటి మీద కునుకు లేకుండా చేస్తాయి. ఇలాంటి సమయంలో మూడు తరాలకూ మూడు ఆర్థిక ప్రణాళికలు అవసరమని సలహా ఇస్తారు పర్సనల్ ఫైనాన్స్ నిపుణులు. సీనియర్ జనరేషన్‌ను తీసుకుందాం. అప్పటికే వారికున్న స్థిరచరాస్తులను బేరీజు వేసి.. జీవితకాలానికి సరిపడా స్థిరాదాయాన్ని సమకూర్చే ఏర్పాట్లు చేయాలి. ఊళ్లో నిరుపయోగంగా ఉన్న ఇంటిని అమ్మకానికి పెట్టి.. ఆ మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయవచ్చు. నెలనెలా వడ్డీ డబ్బు చేతికొస్తే.. ఏ మందుల ఖర్చుకో పనికొస్తుంది. ఇల్లు, ఫ్లాట్ మొదలైనవాటి మీద బ్యాంకులు రివర్స్ మార్ట్‌గేజ్ రూపంలో రుణాలు ఇస్తున్నాయి. ఊళ్లో పొలానికి వచ్చే కౌలు డబ్బును అన్నదమ్ములు పంచేసుకోకుండా.. పెద్దలకే అందేలా ఓ ఒప్పందం చేసుకోవచ్చు.పెద్దల ఖర్చుల విషయంలో తోబుట్టువుల సహకారం తీసుకోవచ్చు. ఎంతోకొంత బాధ్యత తీసుకునేలా ఒత్తిడి చేయవచ్చు. ఎడ్యుకేషన్ లోన్ తీసుకోవడం ద్వారా.. పిల్లల ఫీజుల భారాన్ని దించుకోవచ్చు. దీనివల్ల పిల్లలకూ బాధ్యత తెలుస్తుంది. పాకెట్ మనీ విషయంలోనూ కచ్చితమైన నిర్ణయం తీసుకోవాల్సిందే. పెరిగిన ఖర్చుల కారణంగా ఆ మొత్తానికి కోత విధిస్తున్నట్టు కరాఖండీగా చెప్పేయవచ్చు. వాళ్లూ అర్థం చేసుకోగలరు. అదే సమయంలో సొంత ఆర్థిక ప్రణాళిక కూడా అవసరమే. ఎమర్జెన్సీ ఫండ్, రిటైర్మెంట్ నిధి.. తదితర ఏర్పాట్లు చేసుకోవాలి. అంతేకానీ, శక్తికి మించిన అప్పులు చేయడం, ఆ అప్పులు తీర్చడానికి మరిన్ని అప్పులు చేయడం.. అంతిమంగా ఆర్థిక సంక్షోభంలో చిక్కుకోవడమే. శాండ్‌విచ్ జనరేషన్‌కు ఏ కష్టం వచ్చినా.. అది పాత, కొత్త తరాలు రెండిటిని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. శాండ్‌విచ్ జనరేషన్లు పెరగడానికి ప్రధాన కారణం.. సుదీర్ఘ జీవన ప్రమాణాలు, ఆధునిక వైద్య విధానాలు' అని విశ్లేషిస్తారు సైకాలజిస్టులు. కాబట్టే, ముప్పై అయిదు నుంచి యాభైనాలుగేండ్ల తరంలో నలభైశాతం మంది తీవ్ర ఒత్తిడికి గురవుతున్నట్టు తాజా గణాంకాలు చెబుతున్నాయి. ఆ ఒత్తిడికి కారణం చాలా సందర్భాల్లో కెరీర్ కాదు.. సాక్షాత్తు కుటుంబ బాధ్యతలే.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com






# జపాన్‌లో బిజీ బిజీ..

ఆ మధ్య సినిమాలకు కాస్త బ్రేక్‌నిచ్చిన అగ్ర కథానాయిక సాయిపల్లవి ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా మారింది. ప్రస్తుతం ఈ భామ జపాన్‌లో తన తొలి హిందీ సినిమా షూటింగ్‌లో బిజీగా గడుపుతున్నది. బాలీవుడ్ అగ్ర హీరో అమీర్‌ఖాన్ తనయుడు జునైద్‌ఖాన్‌తో కలిసి సాయిపల్లవి ఓ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం జపాన్‌లోని సపోరోలో షూటింగ్ జరుగుతున్నది. అక్కడ జరిగే సంప్రదాయ మంచు పండగ నేపథ్యంలో కొన్ని సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా సెట్‌లోని కొన్ని స్టిల్స్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. సపోరోలో షూటింగ్ జరుపుకుంటున్న తొలి చిత్రమిదే కావడం విశేషం. సునీల్‌పాండే దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని అమీర్‌ఖాన్ స్వీయ నిర్మాణ సంస్థ నిర్మిస్తున్నది. ఈ సినిమాతో పాటు నితీష్ తివారి తెరకెక్కించబోతున్న 'రామాయణ' చిత్రంలో సాయిపల్లవి.. సీత పాత్రలో నటించబోతున్నది. తెలుగులో ప్రస్తుతం నాగచైతన్య సరసన 'తండేల్'లో నటిస్తున్నది సాయిపల్లవి.





# రీమేక్ సినిమాకు సర్ఫిరా టైటిల్

అక్షయ్‌కుమార్, రాధిక మదన్ జంటగా నటించిన తదుపరి చిత్రానికి ఎట్టకేలకు టైటిల్ ఖరారైంది. సూర్య నటించిన 'సూరరై పొట్రు'కు రీమేక్‌గా రూపొందించిన ఈ సినిమాకు 'సర్ఫిరా' అనే పేరు పెట్టారు. కేప్ ఆఫ్ గుడ్ ఫిల్మ్స్, 2డి ఎంటర్‌టైన్‌మెంట్, అబండంటియా ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై సుధా కొంగర ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఆమె గతంలో 'ఇరుధి సుత్రు' (తమిళం), 'సాలా ఖదూస్' (హిందీ)తోపాటు తెలుగులో వచ్చిన 'గురు' చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో పరేష్ రావల్, సీమా బిశ్వాస్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా జూలై 12న విడుదల కానున్నట్లు అక్షయ్ కుమార్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా ప్రకటించారు. ఈ చిత్రానికి కథా రచన సుధ, షాలిని ఉషాదేవి చేశారు. సంగీతం: జి.వి.ప్రకాశ్ కుమార్, నిర్మాతలు: అరుణా భట్టియా, సూర్య, జ్యోతిక, విక్రమ్ మల్హోత్రా.

# భాగ్యనగరంలో బాలకృష్ణ హంగామా

ఓ వైపు సినిమాలు, మరోవైపు రాజకీయాలు, ఇంకోవైపు కేన్సర్ హాస్పిటల్.. క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు బాలకృష్ణ. మూడు బాధ్యతల్నీ సమర్థవంతంగా నెరవేరుస్తున్నారనడానికి ఆయా రంగాల్లో ఆయన విజయాలే నిదర్శనం. ఏపీలో ఎన్నికల వేడి మొదలైంది. వచ్చే నెల నుంచి బాలకృష్ణ తన నియోజకవర్గం హిందూపురంలో బిజీబిజీ. అందుకే.. బాబీ దర్శకత్వంలో చేస్తున్న 'ఎన్‌బీకే 109' షూటింగ్‌ను చకచకా పూర్తిచేసేపనిలో ఉన్నారు బాలయ్య. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 30శాతం పూర్తిచేసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో వేసిన భారీ సెట్‌లో ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. బాలయ్యపై కీలక సన్నివేశాలతోపాటు ఓ భారీ యాక్షన్ ఎపిసోడ్‌ని కూడా ఈ సెట్‌లోనే తెరకెక్కిస్తున్నారు దర్శకుడు కె.ఎస్.రవీంద్ర(బాబీ).



# కరణ్ జోహార్-సారా సినిమా నేరుగా ఓటీటీలోకి

సారా అలీఖాన్ కీలక పాత్రలో కరణ్ జోహార్ నిర్మించిన తాజా చిత్రం 'ఏ వతన్ మేరే వతన్'. ఇమ్రాన్ హష్మి, సచిన్ ఖేడ్కర్, అభయ్ వర్మ, స్పార్ష్ శ్రీవాత్సవ, అలెక్స్ ఓ నేలి, ఆనంద్ తివారీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కణ్ణన్ అయ్యర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా నేరుగా ఓటీటీ వేదికగా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని మార్చి 21 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు తెలుపుతూ అమెజాన్ ప్రైమ్ గ్లింప్స్‌ను ఇంటర్నెట్‌లో విడుదల చేసింది. భారతదేశ చరిత్రలో ఇప్పటిదాకా ప్రస్తావించని సరికొత్త అధ్యాయాన్ని ఈ సినిమా ద్వారా ఆవిష్కరించనున్నట్లు అమెజాన్ ప్రైమ్ ఈ వీడియో ద్వారా తెలియజేసింది. స్వాతంత్ర్యోద్యమ కాలంలో అండర్ గ్రౌండ్ రేడియో స్టేషన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఉద్యమకారుల్లో ఉత్సాహాన్ని నింపిన ఓ మహిళ కథతో ఈ సినిమాను తెరకెక్కించారు. ఉషా మెహతా జీవిత కథ నుంచి స్ఫూర్తి పొంది ఈ చిత్రాన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తున్నది. 'స్వాతంత్ర్య పోరాటంలో రేడియో కీలక పాత్ర పోషించిందని, అలాంటి ఇతివృత్తంతో రూపొందిన ఈ చిత్ర స్ట్రీమింగ్‌ను ప్రపంచ రేడియో దినోత్సవం సందర్భంగా మార్చి 21న ప్రారంభిస్తుండటం సంతోషంగా ఉందని కరణ్ జోహార్ ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ పేర్కొంది.



# పెంచేస్తున్న ప్రగ్యా జైస్వాల్

# చేతకాకుంటే రాజీనామా చేయ్ రేవంత్..

## సీఎంగా ప్రమాణం చేసి చూపిస్తా : హరీశ్‌రావు



**హైదరాబాద్,**

తెలంగాణ రైతులకు నష్టం కలగకుండా ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు చేపట్టి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. నీళ్లు ఎత్తిపోసేందుకు అవకాశం ఉన్నా కూడా ఆ చర్యలు చేపట్టడం లేదు. వాళ్లకు చేతకాకపోతే రేవంత్‌ను రాజీనామా చేయమను. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చూపిస్తానని హరీశ్‌రావు చెప్పారు.తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో 94 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండితే.. మా హయాంలో మూడు కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండినయ్.. మ్యాజిక్ చేస్తేనో, మంత్రమేస్తేనో పండుతాయా..? మూడు కోట్ల మెట్రిక్ టన్నుల పంట ఎందుకు పండింది. మా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చింది కనుక దాని మీద బురద జల్లాలి. ఏదో ఒక రకంగా మాకు చెడ్డ పేరు తెచ్చి, ప్రజల్లో అనుమానాలు కలిగించే విధంగా దుష్ప్రచారానికి వాళ్లు పాల్పడుతున్నారు. కానీ నిజం నిలకడ మీద తెలుస్తది. మేం రిజర్వాయర్లు నింపి పెట్టినం కనుక యాసంగికి నీళ్లు పోతున్నాయి ఇబ్బంది లేదు. వచ్చే యాసంగికి నీళ్లు రాలేదు అనుకో. కేసీఆర్ ఉన్నంగ నీళ్లు వచ్చినయ్.. ఇప్పుడు ఎందుకు వస్తలేవు అని ప్రజలు ఆలోచించరా..? అని హరీశ్‌రావు అడిగారు.

**ఐయామ్ రెడీ టు టేక్ ఇట్..**

ఇప్పటికీ నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉంది. అదే విషయాన్ని ఇంజినీర్లు కూడా చెబుతున్నారు. వాళ్లకు చేతకాకపోతే మాకు ప్రభుత్వాన్ని అప్పజెప్పమనండి. మేం చేసి చూపిస్తాం. రేవంత్ రెడ్డిని రాజీనామా చేయమను. నేను ఎక్కి చేపిస్తా. రేవంత్‌ను దిగమను. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చూపిస్తా. నాకు మద్దతు ఇస్తా అంటే ఐయామ్ రెడీ టు టేక్ ఇట్. ఆయనకు చేతకాదు.. హరీశ్‌రావు నీవు చేయ్ అంటే చేసి చూపిస్తా. రైతులకు నష్టం కలగకుండా పునరుద్ధరణ చర్యలు చేపట్టమని కోరుతున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**రేవంత్ అలా మాట్లాడొచ్చా..?**

ఎవరు ఎన్నేండ్లు ముఖ్యమంత్రి ఉండాలనేది ప్రజలు నిర్ణయిస్తారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి అని చెబుతున్నాం. మీరు బాగా చేస్తే ఆదరిస్తారు.. లేదంటే బండకేసి కొడుతారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉండి కేసీఆర్‌ను కాల్చేయాలి, ఉరితీయాలని మాట్లాడిండు. ఆయన అలా మాట్లాడొచ్చా..? అని హరీశ్‌రావు అడిగారు.

## బీఆర్ఎస్ రాజ్యసభ అభ్యర్థిగా వద్దిరాజు.. ఖరారు చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భారత రాష్ట్ర సమితి రాజ్యసభ అభ్యర్థిగా వద్దిరాజు రవిచంద్ర అభ్యర్థిత్వాన్ని పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఖరారు చేశారు. అభ్యర్థిత్వం ఖరారైన నేపథ్యంలో ఆయన గురువారం అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. వరుసగా రెండోసారి రాజ్యసభ అవకాశం కల్పించారు. మొదటి దఫాలో వద్దిరాజు రవిచంద్ర 20 నెలల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి) ప్రముఖ వ్యాపారవేత్త. ఆగస్టు 22 మే 18న బీఆర్ఎస్ (టీఆర్ఎస్) రాజ్యసభ సభ్యుడిగా ఖరారు చేసింది. వద్దిరాజు రవిచంద్ర పార్లమెంటులో రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడు కార్యాలయంలో మే 30న రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం స్వీకారం చేశారు. ప్రస్తుతం పదవీకాలం ఏప్రిల్ 2న ముగియనున్నది. ఈ క్రమంలో ఇటీవల రాజ్యసభ సభ్యుల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్న విషయం తెలిసిందే. నామినేషన్లు ఇప్పటికే ప్రారంభమైంది. రేపటితో గడువు ముగియనున్నది. ఈ నెల 27న రాజ్యసభ ఎన్నికలకు పోలింగ్ జరుగనున్నది.

## జనసేనలో టికెట్ రానివారంతా ప్రజాశాంతిలో చేరుతారు : కేఏ పాల్



**అమరావతి.అక్షిత ప్రతినిధి :**

రాబోయే ఎన్నికల్లో జనసేన తరుఫున పోటీకి ఆసక్తి చూపుతున్న ఆ పార్టీ నాయకులకు టికెట్ రాకపోతే ప్రజాశాంతి పార్టీలో చేరుతారని కేఏ పాల్( ఎర్కొన్నారు. తాను విశాఖ ఎంపీగా పోటీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. తనను ఎంపీగా గెలిపిస్తే అంగన్‌వాడీ లను పర్మినెంట్ చేస్తానని, వాలంటీర్లకు రూ.20 వేల జీతం ఇస్తానని వెల్లడించారు.ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ నమ్మకద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. షర్మిల పాదయాత్ర చేయకపోతే జగన్ అధికారంలోకి వచ్చేవాడు కాదని ఆరోపించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ కావాలో, అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే తాను కావాలో ప్రజలు తేల్చుకోవాలని విశాఖ ప్రజలను కోరారు.విశాఖ బొత్స ఝాన్సీ పోటీ చేస్తే వారి కుటుంబ అవినీతి చిట్టా విప్పుతానని హెచ్చరించారు. ఏపీలోని అన్ని స్థానాల నుంచి ప్రజాశాంతి పార్టీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి, ఎన్టీఆర్ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి ఉంటే భారత రత్న వచ్చేదని, ఆయన భారత రత్న ఇవ్వకపోవడం విచారకరమని పాల్ అన్నారు.

## ఐఆర్‌సీటీసీ చైర్మన్‌గా సంజయ్ కుమార్ జైన్

ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ 1990 బ్యాచ్ అధికారి సంజయ్ కుమార్ జైన్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన నియామకాన్ని రైల్వే మంత్రిత్వ శాఖ ఈ నెల 8న ఆమోదించింది. ఆయనకు రూ.1.80లక్షల నుంచి రూ.3.20లక్షల పే స్కేల్ ప్రాతిపదికన సంజయ్‌కుమార్ జైన్ జరిగిందని ఐఆర్‌సీటీసీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలి పింది. ఆయన డిసెంబర్ 31, 2026 వరకు లేదంటే తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు.. ఇందులో ఏది ముందైతే అప్పటి వరకు పదవిలో కొనసాగనున్నారు. ఇంతకు ముందు ఆయన ఉత్తర రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్‌గా సేవలందిస్తున్నారు. అయితే, మహేంద్ర ప్రతాప్ మాల్ పదవీ విరమణ తర్వాత ఐఆర్‌సీటీసీ చైర్మన్ పదవి ఖాళీగా ఉండడం గమనార్హం. జనవరి 2021 నుంచి పోస్టు ఖాళీగా ఉంటూ వస్తుండగా.. మూడేళ్ల తర్వాత ఎట్టకేలకు సంజయ్‌కుమార్ జైన్ చైర్మన్‌గా నియామకమయ్యారు.




## అల్మాయిపేట హత్య కేసును చేదించిన పోలీసులు

**భూ వివాదంతోనే వ్యక్తి హత్య...**

**ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలింపు**

**వివరాలు వెల్లడించిన జోగిపేట సీఐ అనిల్ కుమార్**



**అందోలు, అక్షిత ప్రతినిధి:**

అల్మాయి పేటలో వ్యక్తి హత్య కేసును జోగిపేట పోలీసులు రెండు రోజుల్లోనే చేదించారు. సంగారెడ్డి జిల్లా అందోలు మండల పరిధిలోని అల్మాయిపేట గ్రామంలో ఈ నెల 12న సోమవారం గ్రామ శివారులోని పొలంలో ఆ గ్రామానికి చెందిన మునీరోద్దీన్ (55) ను అతి దారుణంగా హత్య చేసిన ఘటన కలకలం రేపింది. హత్య చేసిన అనంతరం మృతునికి వరుసకు మేనల్లుడు అయిన గఫర్ మునిరుద్దీన్ ను హత్య చేసినట్లు లొంగిపోయాడు.మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్న విచారణ చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి బుధవారం జోగిపేట సీఐ కార్యాలయంలో సీఐ అనిల్ కుమార్, ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్ తో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు.. హత్య కేసు కు సంబంధించి ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని నిందితులుగా గుర్తించి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు. సంగారెడ్డి జిల్లా అందోలు మండలం అల్మాయిపేట గ్రామంలో ఈ నెల 12వ తేదీన జరిగిన మునీరోద్దీన్ (50) హత్య భూ వివాదం కారణంగానే జరిగిందని జోగిపేట సిఐ అనీల్ కుమార్ తెలిపారు. ఈ కేసులో ఆరుగురు నిందితులను గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. అల్మాయిపేట శివారులోని 580 సర్వేనంబర్‌లో అల్మాయిపేటకు చెందిన హయాబీ పేరిట 1.30 ఎకరాల భూమి ఉంది. ఆమె కూతురుకు డాకూర్‌కు చెందిన కమ్రోద్దీన్‌తో వివాహం జరిపించి ఇల్లరికం తెచ్చుకున్నారు. కమురుద్దీన్ తన కుటుంబంతో కలిసి హైదరాబాదులో నివాసం ఉంటున్నాడు. హయాబి బావ ఇస్మాయిల్ కుమారుడు మునిరోద్దీన్ ఈ భూమిలో తమకు కూడా వాటా ఉందని కమురుద్దీన్ కుటుంబంతో తరచూ గొడవ పడేవాడు . ఈ విషయమై పలుమార్లు పంచాయతీలు జరిగిన వారిలో మార్పు రాలేదు. చివరకు ఈ నెల 11వ తేదీన భూమి విషయంలో పోలీస్ స్టేషన్ వరకు వేళ్లగా పోలీసులు ఇరువురికి నచ్చజేప్పి పంపించారు. ఈ నెల 12వ తేదీన హైదరాబాద్ నుంచి కమ్రోద్దీన్, అతని కుటుంబీకులైన గఫర్, కరిష్మాబేగం, మహముబాబేగం, ఎండీ. ఖాదీర్, దూదేకుల అషియాబేగంలు పోలం వద్ద పనులు చేయిస్తుండగా, గ్రామంలో ఉంటున్న మునీరొద్దిన్ అక్కడికి చేరుకొని అభ్యంతరం వ్యక్తం చేస్తూ వారితో గొడవకు దిగాడు.దీంతో వారి మధ్య మాటా మాటా పెరిగింది. కమ్రోద్దీన్ కోపంతో పక్కనే ఉన్న పారతో మునీరొద్దిన్ తలపై బలంగా బాదడంతో కుప్పకూలి కింద పడిపోయాడు. దీంతో అక్కడే ఉన్న కుటుంబీకులు ఒక్కసారిగా విరుచుకుపడి బండరాళ్లతో మునీరొద్దిన్ ముఖంపై మోదడంతో అక్కడికక్కడే మతి చెందినట్లు సీఐ తెలిపారు. అనంతరం వీరంతా అక్కడి నుంచి పారిపోగా, వారి కోసం రెండు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టగా అందోలు మండలం సంగుపెట వద్ద వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, తామే చంపినట్లుగా నేరం అంగీకరించడంతో వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు సిఐ తెలిపారు.

## కాంగ్రెస్‌తో పాటే దోస్తీకి మజ్లిస్ పార్టీ తయ్యార్?

**మేడిగడ్డ సందర్శనకు కాంగ్రెస్‌తో పాటు మజ్లిస్ ఎమ్మెల్యేలు?**

**అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీకి మజ్లిస్ అనుబంధంగా మారిపోయింది. బీఆర్ఎస్ కు పూర్తి దూరం పాటిస్తోంది. మేడిగడ్డ సందర్శనకు కాంగ్రెస్ తో పాటు మజ్లిస్ ఎమ్మెల్యేలు కూడా వెళ్లారు.దీంతో తెలంగాణ రాజకీయంలో స్పష్టత వచ్చి ంది. మజ్లిస్ ఇక ఎంత మాత్రం బీఆర్ఎస్ మిత్రపక్షం కాదని తేలిపోయింది. మేడిగడ్డ టూర్ పెట్టుకుంది బీఆర్ఎస్ కేసీఆర్ కు వ్యతిరేకంగా అలాంటి టూర్ కు మజ్లిస్ వెళ్లడం అంటే కాంగ్రెస్ వైపు ఉన్నట్లుగా తేల్చడమే. నిజానికి మజ్లిస్ కాంగ్రెస్ మిత్రపక్షం కాదు.అధికారంలో ఎవరు ఉంటారో? వారికి మిత్రపక్షంగా మజ్లిస్ ఉండటం ఆనవాయితీగా వస్తుండటం మామూ లే తెలంగాణలో అధికారంలో ఉన్న పార్టీతో జత కలిసి పాతబస్తీలో మరొకర్ని రానివ్వకుండా మరొకరికి మద్దతు ఇవ్వకుండా చూసుకుంటూ ఉంటారు. ఇప్పుడు అదే ఫార్ములా పాటిస్తున్నారు. కాంగ్రెస్ కూడా తమకు ఉన్న తక్కువ ఎమ్మెల్యేల మద్దతు కారణంగా మజ్లిస్ తో సామరస్యంగానే ఉండాల నుకుంటోంది. రాజ్యసభ ఎన్నికల్లో కూడా మజ్లిస్ విధానం కీలకమయ్యే అవకాశం ఉంది. పోటీ ఉంటే కాంగ్రెస్ కు మద్దతి స్తుంది. అంతగా సమస్య అయితే ఓటింగ్ కు దూరంగా ఉంటు ంది. ఇది కూడా కాంగ్రెస్ కు మేలుచేస్తుంది. బీఆర్ఎస్ కు మాత్రం ఓటువేయదు.ఓరకంగా ఈ విషయం లో రేవంత్ రెడ్డి అడ్వాంటేజ్ సాధించినట్లే నని భావిస్తున్నట్లు రాజకీయ పరిశీల కులు భావిస్తున్నారు.



## అసెంబ్లీలో కంచెల పాలన తెచ్చారు.. సీఎం రేవంత్‌పై ఎమ్మెల్యే పల్లా ఫైర్



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కంచెల పాలన తెచ్చారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నిప్పులు చెరిగారు. అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. సీనియర్ ఎమ్మెల్యే, దళిత నాయకుడు కడియం శ్రీహరిపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడిన అనుచిత భాషను వెంటనే రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కడియం సీనియర్ ఎమ్మెల్యే.. ఆయన ఎక్కడా బడ్జెట్‌కు సంబంధం లేని విషయాలు మాట్లాడలేదన్నారు. సీఎం రేవంత్ ఇష్టమొచ్చిన భాష మాట్లాడుతూ దాన్ని తెలంగాణ భాషగా చెప్పుకుంటున్నాడు. తెలంగాణ భాషను సీఎం అవమానపరుస్తు న్నారు అని మండిపడ్డారు. సెక్రటేరియట్‌లో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలనే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆయనకు తెలంగాణకు ఏం సంబంధం..? అని ప్రశ్నించారు. అక్కడ కేసీఆర్ హయాంలో ప్రతిపాదించిన తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలి. రెండు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్య స్ఫూర్తి లోపించింది. అసెంబ్లీలో కంచెల పాలన తెచ్చారు.. మా గొంతు నొక్కుతున్నారు అని పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు.

## తెలంగాణలో పది మంది అడిషనల్ ఎస్పీల బదిలీ

తెలంగాణలో పది మంది అడిషనల్ ఎస్పీలకు స్థానచలనం కలిందింది. పది మంది అధికారులను బదిలీ చేస్తూ ప్రిన్సిపల్ సెక్రెటరీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ అడిషనల్ డీసీపీగా ఎన్ఎస్ మోహన్‌రాజా, రామగుండం అడిషనల్ డీసీపీ (ఆపరేషన్స్)గా వీ శ్యామ్‌బాబు, సౌత్‌జోన్ అడిషనల్ డీసీపీగా టీ స్వామి, ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీగా ముత్యంరెడ్డి, జెన్‌కో అడిషనల్ ఎస్పీగా డీ ప్రతాప్, తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ అడిషనల్ ఎస్పీగా ఆర్ సుదర్శన్‌ను నియమించారు. అక్టోపస్ అడిషనల్ ఎస్పీగా కే గంగారెడ్డి, హైదరాబాద్ సిటీ-1 అడిషనల్ డీఎస్పీగా ఎస్ రంగారావు, భూపాలపల్లి అడిషనల్ డీసీపీగా నరేశ్‌కుమార్, అక్టోపస్ అడిషనల్ ఎస్పీ హనుమంతరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

గురువారం, 15 ఫిబ్రవరి 2024
పేజీలు : 8

## విస్తృతంగా తపాలా సేవలు




వార్త 8లో

# పట్టభద్రుల ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

## కలెక్టర్ హరి చందన

**అక్షిత ప్రతినిధి:**

వరంగల్- ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు ఫారం- 18 లో నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 24 ,2024 న ప్రచురించే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితా ఆధారంగా వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎన్నికలలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫిబ్రవరి 6,2024 వ తేదీని దరఖాస్తుల స్వీకరనకు చివరి తేదీగా నిర్ణయించి నప్పటికి, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. అందువల్ల అర్హులైన వారు, ఇంకా ఓటరుగా నమోదు చేసుకోనని వారు ఫారం -18 లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఫిబ్రవరి 6, 2024 నుండి నుండి మార్చి 14, 2024 వరకు వచ్చిన దరఖాస్తులన్నింటిని క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారం సమయంలో పరిష్కరించి , తుది ఓటరు జాబితా ఏప్రిల్ 4న ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. అందువల్ల అర్హులైన వారందరూ ఫారం- 18 లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం లో ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకుగాను దరఖాస్తుదారు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ పరిధిలో నివాసి అయి ఉండాలని, నిర్ణయిం చిన అర్హత తేదీకి 3 సంవత్సరాల ముందుగా అవసరమైన విద్యార్హతలను కలిగి ఉండాలని, ప్రస్తుత ఓటరు నమోదు కోసం ...మిగతా 2లో

## రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన




**చేర్యాల,ఫిబ్రవరి 14 అక్షిత ప్రతినిధి:**

రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం చేర్యాల సిఐ శీను, ఎస్ఐ దామోదర్ తో కలిసి చేర్యాల పట్టణంలోని మెయిన్ రోడ్డు రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు మరియు ట్రాఫిక్ నిబంధనల గురించి వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

వార్త 8లో



## 18న రాష్ట్ర ముఖ్యమంత్రి కొడంగల్ రాక

వార్త 8లో

## డిఎల్పిఓగా బాధ్యతలు చేపట్టిన రాఘవరావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారిగా ఎం.రాఘవరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నకల కమిషన్ నిర్దేశకాలతో జహీరాబాద్ డివిజనల్ పంచాయతీ అధికారిగా పని చేస్తున్న ఆయన బదిలీపై మిర్యాలగూడ కు వచ్చారు. ఇప్పటివరకు ఉన్న డిఎల్పిఓ డి.



ప్రతాప్నాయక్ యాదాద్రి జిల్లా చోటుప్పల్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్పెషల్ ఆఫీసర్స్, గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్షించనున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మధు, జూనియర్ అసిస్టెంట్ గులాం అలీ, శ్రీకాంత్, దుర్గమ్మ, పంచాయతీ కార్యదర్శులు కోడిరెక్క రాజేందర్ కుమాం తదితరులున్నారు.

# అమృత్ మిత్రలో ఎస్‌హెచ్‌జీలను భాగస్వాములను చేయండి

## బల్దియా ఇంచార్జ్ కమీషనర్ రాధికా గుప్తా

**వరంగల్, అక్షిత బ్యూరో:**



అమృత్ మిత్ర కార్యక్రమం లో ఎస్ హెచ్ జీ (స్వయం సహాయక బృందాలు)లను భాగస్వాము లను చేయాలని బల్దియా ఇంచార్జ్ కమీషనర్ రాధికా గుప్తా అన్నారు. బుధవారం ప్రధాన కార్యాలయం లో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఇంచార్జ్ కమీషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ 2.0 (అమృత్ 2.0)కార్యక్రమం లో భాగం గా "మహిళల కోసం నీరు, మహిళలకు నీరు" అంశం...మిగతా 2లో




## అంగన్ వాడి కేంద్రానికి ఫ్యాన్స్ వితరణ

వార్త 8లో

# విద్యా, సౌకర్యాలపై ఆరా.. విజయభారతి సాయని







నల్గొండ, అక్షిత ప్రతినిధి :

మూడు రోజుల నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సాయని బుధవారం గుర్రంపోడు మండల ఆదర్శ పాఠశాల, కళాశాలను, కొండమల్లేపల్లి గురుకుల పాఠశాల,నాగార్జున సాగర్ ఏరియా ఆసుపత్రి లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల వాతావరణం, పిల్లలకి అందిస్తున్న విద్య, సౌకర్యాలు, ఆరోగ్యం, పరిసరాల పరిస్థితి, వారికి కల్పిస్తున్న వసతి, పిల్లల హక్కులు తదితర విషయాలను ఆమె పరిశీలించారు . జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు వెంట నోడల్ అధికారి గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, సిడిపిఓ హరిత, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# వైభవంగా భూదేవి-శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ మండలంఅవంతిపురం శ్రీ వెంకటేశ్వర స్వామి 44వ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కొండపై వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వరుడికి బుధవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు విశ్వక్సేనపూజ,అభిషేకములు,నిత్య హోమం,ఆలయ బలిహరణ, స్వామి వారి ఎదుర్కోళ్ళు, అనంతరం స్వామి వారి కళ్యాణం, బ్రహ్మోత్సవాలను పండితుల పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ శాశ్వత అధ్యక్షులు డాక్టర్ టి శరత్ బాబు తెలిపారు. కన్నుల పండువ లా జరిగిన స్వామివారి కల్యాణ వేడుకలలో అనంతపురం గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలతోపాటు మిర్యాలగూడ నేరేడుచర్ల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణ కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించి, ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదలను స్వీకరించారు.అదేవిదంగా శ్రీ పంచమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన శ్రీ సరస్వతి అమ్మవారి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నామని , ఈ సందర్భంగా విశేష పూజలతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసఏర్పాట్లు,అన్నదాన కార్యక్రమాలను చేశామన్నారు. 15న విశిష్ట పూజలతో తీర్థ ప్రసాదాల వినియోగం జరుగుతుందని కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. సమావేశంలో ఆలయ ఈఓ కే రామచంద్ర ప్రసాద్ ఉన్నారు.



# అమృత్ మిత్రలో ఎస్‌హెచ్‌జీలను భాగస్వాములను చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన ఇతి వృత్తం గా స్వచ్ఛమైన, స్థిరమైన నీటిని ప్రజలు పొందడం ఆరోగ్యం, శ్రేయస్సు తో పాటు కీలకమైన ప్రాథమిక హక్కు లతో పాటు, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ (సుస్థిర లక్ష్యాల్లో) బాగంగా 2030 నాటికి ఈ ఛాలెంజ్ ద్వారా నీటి సమస్యను ఎదుర్కొనే వ్యక్తుల సంఖ్యను గణనీయంగా తగ్గించాలనే ఉద్దేశ్యం తో పెరుగుతున్న నీటి కొరత సమస్యను పరిష్కరించడం కోసం ,ఎఫ్ ఎస్ టి పి ల,ఎస్ టి పి లు,పార్క్ ల నిర్వహణను ఎస్ హెచ్ జీ బృందాలకు అందించాలని ప్రభుత్వం సంకల్పించడం జరిగిందని,ఇట్టి నేపద్యం లో నిర్వహించే సేవల ఆధారం గా ప్రతి సం. బల్దియా కు రూ .2 నుండి రూ.10 లక్షల వరకు అందజేస్తారని, దీని కోసం సూచించిన వివిధ విభాగాలకు చెందిన అధికారులను, టి ఎల్ ఎఫ్ లను భాగస్వాములను చేసి కమిటీ ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహించేలా ప్రణాళికలు తయారు చేయాలని, ప్రాజెక్ట్ లో భాగం గా ఎస్ హెచ్ జీ సభ్యులు నగర వ్యాప్తం గా నీటి శాంపిల్ ల సేకరణ, నాణ్యత పరిశీలన తో పాటు వారికి కేటాయించిన డివిజన్ లలో నీటి లీకేజీల గుర్తింపు వంటి విధులు నిర్వహించి సంబంధిత విభాగ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారం లో చొరవ చూపాలని ఈ సందర్భం గా ఇంచార్జ్ కమీషనర్ అధికారులకు.సూచించారు.

ఇట్టి కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజేష్,సెక్రెటరీ విజయ లక్ష్మి, హెచ్ ఓ రమేష్,టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్, ఈ ఈ రాజయ్య,డి ఎం సి లు రజిత రాణి,రేణుక టి ఎం సి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

అర్హత తేదీ నవంబర్ 1, 2023 గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. అర్హులైన వారు ఫారం -18 తో పాటు ,నియమించబడిన అధికారి చే ధ్రువీకరించబడిన డిగ్రీ లేదా డిప్లమా ధ్రువ పత్రం, ప్రభుత్వ రికార్డులో నమోదు కాబడిన గ్రాడ్యుయేట్ ఉద్యోగికి గెజిటెడ్ హెడ్ ఆఫీస్ జారీ చేసిన సర్టిఫికెట్ కాపీ, సంబంధిత విశ్వవిద్యాల యం జారీ చేసిన రిజిస్టర్ గ్రాడ్యుయేట్ నమోదు చేసుకున్న రికార్డులో ధ్రువీకరించబడిన ధ్రువ పత్రం, న్యాయవాదుల రోల్, మెడికల్ ప్రాక్టీషనర్, రిజిస్టర్డ్ చార్టెడ్ అకౌంట్ రిజిస్టర్, రిజిస్టర్డ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ద్వారా నిర్వహించబ డుతున్న ఇంజనీర్ల రిజిస్టర్ మొదలైనవి లేదా యూనివర్సిటీ రిజిస్ట్రార్,యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న కాలేజీ ప్రిన్సిపాల్ లేదా వారు చదివిన కాలేజీ డిపార్ట్మెంట్ నుండి పొందిన సర్టిఫికెట్ , సంబంధిత విశ్వవిద్యాలయం లేదా సంస్థ ద్వారా జారీ చేయబడిన నకలు ను జిల్లాకు చెందిన నియమించబడిన అధికారిచే ధ్రువీకరించబడిన ధ్రువపత్రం జత చేయాలని తెలిపారు. దరఖాస్తుదారు ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ లేదా సంబంధిత అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సరైనదిగా భావించి సంతృప్తి చెందే విద్యార్హతను కలిగి ఉన్న డాక్యుమెంటరీని సమర్పించాలని ఆమె తెలిపారు.

# నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీగా రాములు నాయక్



నల్గొండ, అక్షిత ప్రతినిధి :

నల్లగొండ జిల్లా నూతన అడిషనల్ ఎస్పీగా బి.రాములు నాయక్ బాధ్యతలు స్వీకరించారు.

ఇప్పటి వరకు అడిషనల్ ఎస్పీగా సంగారెడ్డిలో పని చేస్తూ నల్లగొండ అడిషనల్ ఎస్పీ (పరిపాలన అధికారిగా)నేడు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లాలో వివిధ స్థాయిలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన అనుభవం ఉన్నందున జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పని చేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పట్ల, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# వరంగల్ పార్లమెంట్ ని అన్ని రకాలుగా కాంగ్రెస్ అభివృద్ధి చేస్తుంది... డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**



పరకాల నియోజకవర్గం గుండెప్పాడు లో ఎంపి ఆస్పిరంట్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించి రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారని రామకృష్ణ అన్నారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని తద్వారా పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలు మొదలవుతాయని ముఖ్యంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గనికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా వరంగల్ కి ఎయిర్పోర్ట్ అదేవిధంగా కొన్ని అభివృద్ధి పనులు పూర్తవుతాయని కాబట్టి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిలో ముందుకు వెళ్లేలా ఎంపీ అభ్యర్థిని గెలిపించి మరోసారి కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని డాక్టర్ పెరుమళ్ళ రామకృష్ణ అన్నారు.

# అర్హులైన పట్టభద్రులు ఫారం 18 ఓటు నమోదు చేసుకోవచ్చు... ఏఇఆర్ఓ చెన్నయ్య

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాషణమ ండలి పట్టభద్రుల నియోజకవర్గంలో ఫారం 18ద్వారా ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉందని మిర్యాలగూడ ఆర్డీఓ, సహాయ ఓటు నమోదు అధికారి బై. చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నమోదు గడువు ఫిబ్రవరి 6తో ముగిసిందని ఆ లోగా దరఖాస్తూ చేసుకున్న వారి విషయంలో ఫిబ్రవరి 14వరకు అభ్యంత్రాలు స్వీకరించామని తుది జాబితా ఏప్రిల్ 14 ప్రచురిస్తామని ఆయన అన్నారు. నమోదు ప్రక్రియ ఆగదని ఆయన అన్నారు.

# పట్టభద్ర ఓటర్లుగా నమోదు చేసుకోండి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

వరంగల్- ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు ఫారం- 18 లో నమోదు చేసుకోవచ్చని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 24 ,2024 న ప్రచురించే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితా ఆధారంగా వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎన్నికలలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫిబ్రవరి 6,2024 వ తేదీని దరఖాస్తుల స్వీకరనకు చివరి తేదీగా నిర్ణయించినప్పటికి, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని తెలిపారు. అందువల్ల అర్హులైన వారు, ఇంకా ఓట రుగా నమోదు చేసుకోనని వారు ఫారం -18 లో నమోదు చేసు కోవచ్చని తెలిపారు. ఫిబ్రవరి 6, 2024 నుండి నుండి మార్చి 14, 2024 వరకు వచ్చిన దరఖాస్తులన్నింటిని క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారం సమయంలో పరిష్కరించి, తుది ఓటరు జాబితా ఏప్రిల్ 4న ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. అందువల్ల అర్హులైన వారందరూ ఫారం- 18 లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం లో ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకుగాను దరఖాస్తుదారు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ పరిధిలో నివాసి అయి ఉండాలని, నిర్ణయించిన అర్హత తేదీకి 3 సంవత్సరాల ముందుగా అవసరమైన విద్యార్హతలను కలిగి ఉండాలని, ప్రస్తుత ఓటరు నమోదు కోసం అర్హత తేదీ నవంబర్ 1, 2023 గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. అర్హులైన వారు ఫారం -18 తో పాటు నియమించబడిన అధికారిచే ధ్రువీకరించబడిన డిగ్రీ లేదా డిప్లమా ధ్రువ పత్రం, ప్రభుత్వ రికార్డులో నమోదు కాబడిన గ్రాడ్యుయేట్ ఉద్యోగికి గెజిటెడ్ హెడ్ ఆఫీస్ జారీ చేసిన సర్టిఫికెట్ కాపీ, సంబంధిత విశ్వవిద్యాలయం జారీ చేసిన రిజిస్టర్ గ్రాడ్యుయేట్ నమోదు చేసుకున్న రికార్డులో ధ్రువీకరించబడిన ధ్రువపత్రం, న్యాయవాదుల రోల్, మెడికల్ ప్రాక్టీషనర్, రిజిస్టర్డ్ చార్టెడ్ అకౌంట్ రిజిస్టర్, రిజిస్టర్డ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ద్వారా నిర్వహిం చబడుతున్న ఇంజనీర్ల రిజిస్టర్ మొదలైనవి లేదా యూనివర్సిటీ రిజిస్ట్రార్,యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న కాలేజీ ప్రిన్సిపాల్ లేదా వారు చదివిన కాలేజీ డిపార్ట్మెంట్ నుండి పొందిన సర్టిఫికెట్ , సంబం ధిత విశ్వవిద్యాలయం లేదా సంస్థ ద్వారా జారీ చేయబడిన నకలు ను జిల్లాకు చెందిన నియమించబడిన అధికారిచే ధ్రువీకరించబడిన ధ్రువపత్రం జత చేయాలని తెలిపారు. దరఖాస్తుదారు ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ లేదా సంబంధిత అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సరైనదిగా భావించి సంతృప్తి చెందే విద్యార్హతను కలిగి ఉన్న డాక్యుమెంటరీని సమర్పించాలని ఆయన తెలిపారు.

# సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకం

**- జోగిపేట సిఐ అనిల్ కుమార్**

**- విలువలు కలిగిన జర్నలిజంతో సమాజానికి మేలు**

**- అందోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల రాంబాబు**

**అందోలు, అక్షిత ప్రతినిధి:-**

సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకమని జోగిపేట సిఐ అనిల్ కుమార్ అన్నారు. బుధవారం జోగిపేటలో ఓ ఛానల్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ఘటన జరిగినప్పుడు ప్రజలకు ఉన్నది ఉన్నట్లుగా తెలియజేస్తే జర్నలిజంపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందన్నారు. ప్రజలకు అర్థమయ్యే విధంగా వార్తలు రాయాలన్నారు. రాసే వార్తల్లో స్పష్టత ఉండాలని, ఊహించుకుని వార్తలు రాయొద్దని సూచించారు. జర్నలిస్టులు వార్తను ప్రచురించిప్పుడు దాని పర్యవసనాలను సైతం ఆలోచించాలని, ఇది సమాజాన్ని చైతన్య పరిచే జర్నలిస్టులకు ఉండాల్సిన ముఖ్య లక్షణమన్నారు.

**-విలువలు కలిగిన జర్నలిజంతో సమాజానికి మేలు: ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాంబాబు**

విలువలు కలిగిన జర్నలిజం తోనే సమాజం మనుగడ సాధిస్తుందని, మెరుగైన సమాజం కోసం పాత్రికేయులు నిరంతరం కృషి చేయాలని అందోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల రాంబాబు అన్నారు.పత్రికా విధానాలకు, ఆవశ్యకతకు నారద మహర్షి ఆలోచనా విధానాలు బీజం వేశాయని, ప్రపంచంలోనే మొట్టమొదటి పాత్రికేయుడు నారద మహర్షి అనడంలో అతిశయోక్తి లేదన్నారు. అపార జ్ఞానసముపార్జన



కలిగిననారద మహర్షి తన జ్ఞానాన్ని ,ఆలోచన విధానాలను అనుసరించి కేవలం ఒక్కరే ఆనాడు త్రి లోకాలకు సమాచారాన్నిఅందించేవారని తెలిపారు. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు చేరవేయడంలో పత్రికా రంగం ప్రముఖ పాత్ర వహిస్తోందని, సమాజ మనుగడకు మీడియా రంగం కీలకంగా మారిందన్నారు.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నాణ్యమైన, విశ్వసనీయ సమాచారాన్ని అందించడంలో ప్రతి ఒక్క జర్నలిస్టు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు సత్యం, రాజు,నర్సింలు, నాగేష్ తో పాటు స్థానిక పలువురు నాయకులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి...జక్కుల నరసింహ

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని నల్లగొండ పట్టణం లోని సుభాష్ విగ్రహం వద్ద ఈనెల16నా జరిగే సైట్ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరుగు రైతు కార్మిక దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను బందును విజయవంతం చేయాలని అఖిలభారత విప్లవ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కుల నరసింహ మాట్లాడుతూ రైతులు మరియు కార్మికులకు బందులో పాల్గొనాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రైతన్న సమస్యలను పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం రుణమాఫీ విద్యుత్ ప్రైవేట్ రద్దు చేయాలి రైతాంగానికి రాతపూర్వకంగా రాసి ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిన్న పంజాబ్ హర్యానా సరిహద్దులో జరిగిన రైతులపై దాడిని పోలీసు నిర్బంధాన్ని ఖండిస్తున్నాం అన్నారు

గ్రామీణ రైతాంగం పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నారు కార్యక్రమంలో ఆంజనేయులు, మెరుగు వసంత్ ,కుమార్ జానపాటి, శ్రీరాములు ,కట్ట బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం ) జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 న జరిగే గ్రామీణ బారత్ బంద్ జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం ) జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సయుక్త కిసాన్ మోర్చా జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ పది సంవత్సరాల కాలంలో రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడిందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ సిఫారసులు బిజెపి ప్రభుత్వం బుట్ట దాఖలు చేసిందన్నారు.ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ లో నిధులు తగ్గిస్తూ కూలీలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు, ఉపాధి హామీ పథకానికి 200కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు, రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని డిమాండ్ చేశారు, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కార్పోరేట్ ల సంపద లక్షల కోట్ల రూపాయలుపెరుగుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం కార్పోరేట్ లకు అమ్ముకుంటూ దేశ భవిష్యత్తు ను ప్రమాదంలో పడేస్తుందన్నారు. పేదలందరికీ మంచిరోజులు వచ్చాయని చెప్పిన బిజెపి ప్రభుత్వం, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. సంవత్సరానికి



2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు.బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి దేశాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని కోరుతూఫిబ్రవరి 15న సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు ఇంజనీర్ కళాశాల దగ్గరలోని ఎన్టీఆర్ విగ్రహం నుండి కొత్త బస్టాండ్ వరకు భారత్ బంద్ ను జయప్రదం చేయాలని భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎస్ కే యం జిల్లా కన్వీనర్ మండారి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్ కే యం జిల్లా కన్వీనర్లు నెమ్మది వెంకటేశ్వర్లు, బొడ్డు శంకర్, మట్టిపల్లి సైదులు, ప్రజా సంఘాల జిల్లా నాయకులు చెరుకు ఏకలక్ష్మి, వీరబోయిన రవి, వేల్పుల వెంకన్న,మేకన పోయిన శేఖర్,ఎం. రాంబాబు, పోలే బోయిన కిరణ్, వల్లపు దాసు సాయికుమార్, అర్వపల్లి లింగయ్య, యాతాకుల వెంకన్న, కోడి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన మహిళను హాస్పటల్ చేర్చిన ఇన్స్ స్పెక్టర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



హంటర్ రోడ్డు గ్రీన్ వుడ్ స్కూల్ ప్రాంతంలో రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి రోడ్డు పై మహిళ పడి ఉన్నట్లుగా మట్టేవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి కి సమాచారం రావడంతో వెంటనే స్పందించిన ఇన్స్ స్పెక్టర్ గాయపడి రోడ్ పై పడి వున్న మహిళను స్వయంగా స్థానికుల సహాయంతో తన పోలీస్ వాహనములో చికిత్స కోసం యం.జి.యం కు తరలించారు. పోలీస్ ఇన్స్ స్పెక్టర్ స్పందించిన తీరు పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

# నేడు కొమురవెల్లి నూతన రైల్వే స్టేషన్ భూమి పూజ కార్యక్రమానికి కిషన్ రెడ్డి రాక....!

**జనగామ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ బీరప్ప.....!!**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గంలో నేడు గురువారం రోజు కొమురవెల్లి నూతన రైల్వే స్టేషన్ భూమి పూజ ప్రారంభ ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర సంస్కృతిక పర్యాటక శాఖ మాత్యులు రాష్ట్ర శాఖ అధ్యక్షులు జి కిషన్ రెడ్డిలిగారి చేతుల మీదగా ప్రారంభోత్సవం, మరియు కొమరవెల్లి దేవాలయ అభివృద్ధి, సందర్శనకు మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి లిమోహన్ యాదవ్ లి విచ్చేస్తున్న శుభ సందర్భంగా. గురువారం రోజు ఉదయం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి , సమక్షంలో. మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రత్యేకంగా ఈ కార్యక్రమ పరిశీలనకు వచ్చిన ఆ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి రాహుల్ కొటారి జీ మరియు ముఖ్యమంత్రి బృందానికి ప్రత్యేక స్వాగతం పలికి, రేపటి కార్యక్రమం ఏర్పాటును ప్రత్యేకంగా పరిశీలిస్తు దగ్గరుండి అన్ని కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు లిబీరప్ప బేజాడి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలలోనే రెండో శ్రీశైలం గా పేరుగాంచిన భక్తుల పట్ల కొంగు బంగారం అయినా కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధికి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని నూతన రైల్వే లైన్ తో పాటు స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల దేవాలయం అభివృద్ధి తో పాటు పర్యాటకంగా ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని కాబట్టి రేపటి కార్యక్రమానికి భక్తులు , ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు ...



# మిర్యాలగూడ ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన దుర్గాప్రసాద్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ గా పిఎన్ దుర్గాప్రసాద్ బుధవారం ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇన్స్పెక్టర్ గా ఉన్న పి. రాఘవేందర్ సైబరాబాద్ కామెషనరేట్ బదిలీ కాగా ఆయన స్థానంలో నల్లగొండ సీసీఎస్, కోదాడ సిఐగా పని చేసిన దుర్గాప్రసాద్ మిర్యాలగూడ ఒన్ టౌన్ కు బదిలీపై వచ్చారు. తొలుత ఎస్ఐలు, సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో శాంతి భద్రతలు నిర్వహిస్తామని, గంజాయి అరికట్టెందుకు తన వంతు కృషి చేస్తానాన్నారు. శుభాకాంక్షలు తెలిపే వారు బొకేలు, పూలమాలలు శాలవాలు తీసుకు రావద్దని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం నోటుబుక్స్ తీసుకు రావాలని కోరారు.

# ఎంసీపీఐయు ఆధ్వర్యంలో తాండ్ర కుమార్ వర్ధంతి



పుష్పలు తాండ్రకుమార్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఎంసీపీఐయు ఆధ్వర్యంలో ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి నల్గొండ జిల్లా కమిటీ బుధవారం నిర్వహించింది. మిర్యాల గూడ మండలం యాదగారుపల్లి నుండి ర్యాలీగా వై జంక్షన్ వద్దకు చేరుకొని బిఎన్ రెడ్డి విగ్రహం వద్ద సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, నాయకులు కాశీ, భరత్, సందీప్, మౌనిక, సైదమ్మ, సువార్త,



# ముగిసిన ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ...!

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించి ఈవీఎం గోడౌన్ సీల్...!!

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య....!!!

**జనగామ, అక్షర ప్రతినిధి:**

బుధవారం నాడు, కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్లో (ఈవీఎం) యంత్రాల మొదటి దశ తనిఖీ (ఎఫ్ఎల్ సి) ప్రక్రియను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పరిశీలించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు (ఈవీఎం)ల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో (10) మంది ఇంజనీర్ల ఆధ్వర్యంలో సుమారు (150) సిబ్బందితో చివరి రోజు ఎఫ్ఎల్ సీ ప్రక్రియ ముగిసిందన్నారు. ఎఫ్ఎల్ సీ నిర్వహిస్తున్న సాంకేతిక నిపుణులతో ఇప్పటి వరకు జరిగిన ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ నెల 7వ తేదీ నుంచి మొదలైన ఈ ప్రక్రియ ఎన్నికల నిబంధనలను ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగాఈవీఎంలు,బ్యాలెట్ యూనిట్లు, (1366) కంట్రోల్ యూనిట్లు,(1122) వివి ప్యాట్ల(1297) మొదటి దశ తనిఖీ






పూర్తయిందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాక్ పోల్ ఓటింగ్ లో పాల్గొన్నారు, ఈ పరిశీలనలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిఆర్ఎస్ రావెల రవి, బిజెపి విజయ్ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సి హెచ్.శ్రీనివాస్ రెడ్డి, ఎం .శ్రీనివాస్, టిడిపి అజయ్, సి పి ఎం జె.ప్రకాశ్, బి ఎస్ పి జె. కుమార్,సాంకేతిక నిపుణులు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు సమితి కట్టంగూర్ మండల ఉపాధ్యక్షుని నియామకం



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

సమాచార హక్కు వికాస సమితి కట్టంగూరు మండల ఉపాధ్యక్షులుగా గుండు సంపత్ ని నియమిస్తూ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎర్రమధ కృష్ణారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం 2005 పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, ప్రజలకు సేవ చేయడానికి తగినంత సమయం కేటాయించాలని, సమితి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో తన వంతు బాధ్యతను నిర్వహిస్తూ, సమితి నియమ,నిబంధనలకు లోబడి కమిటీ నిర్ణయాలు వ్యవస్థాపక అధ్యక్షులు ఆదేశాల ప్రకారం నడుచుకోవాలని ప్రజలందరి మేలు కోసం కృషి చేయాలని కోరుతూ నియామక పత్రం జారీ చేయడం జరిగింది అని తెలిపారు.

# భోగ సహదేవ్ కుమారుడి వివాహ వేడుకలు

## - వివేక్, వేద దంపతులను ఆశీర్వదించిన ప్రముఖ వ్యాపారవేత్త

## - కూనూరు సాయి కుమార్ గౌడ్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం, భోగారం గ్రామానికి చెందిన భోగ



సహదేవ్ కుమారుడు వివేక్ %d% వేద ల వివాహం ఎల్లగిరి క్రాస్ రోడ్ కొయ్యలగూడెం లో జరిగిన వివాహ వేడుకలకు ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భోగ నాగార్జున, గోశిక వెంకటేశ్వర్లు, భోగ గణేష్, కూనూరు నరేష్, భోగ సత్యనారాయణ, భోగ ఉపేంద్ర, పొట్లపల్లి సురేష్, పాల్గొన్నారు.

# గోపాల్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఘనపురం నాగేష్ ...!



**జనగామ ,అక్షర ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో గోపాల్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఘనపురం నాగేష్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నీల నవీన్,మహిళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా గంగరబోయిన రాజమ్మలను ఎన్నుకోవడం జరిగింది. బచ్చన్నపేట మండలంలోని, గోపాల్ నగర్ గ్రామంలోను మండల కాంగ్రెస్ పార్టీ ఎన్నిక సమన్వయ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ శాఖ కమిటీ జరిపారు. గోపాల్ నగర్ లో గ్రామ శాఖ అధ్యక్షులుగా ఘనపురం నాగేష్ , ఉపాధ్యక్షులుగా నీల జంపయ్య , పిట్టల రాములు , ప్రధాన కార్యదర్శిగా పులుగం నాగభూషణం , పస్తం తిరుపతయ్య , కార్యదర్శి మామిడాల నరసింహులు కోశాధికారి బాలరాజు , యూత్ అధ్యక్షులుగా నీల నవీన్ , ఉపాధ్యక్షులుగా బొమ్మ జనార్ధన్ , సాయిరాం , సంతోష్ , మహిళ కమిటీ అధ్యక్షురాలుగా గంగరబోయిన రాజమ్మ , ఉపాధ్యక్షులుగా చింతల లక్ష్మి , ప్రధాన కార్యదర్శిగా అంజమ్మ , కార్యవర్గ సభ్యులను నియామకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ ఎన్నిక నాయకులు నల్లగోని బాలకిషన్ గౌడ్, నిడిగొండ శ్రీనివాస్, నూకల బాల్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ టూ టౌన్ సిఐగా నాగార్జున



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా పిన్నెని నాగార్జున బుధవారం మధ్యాహ్నం బాధ్యతలు తీసుకున్నారు. నల్లగొండ జిల్లాలో సైబర్ క్రైమ్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఆయన బదిలీ అయినా ఇన్స్పెక్టర్ ఎ. నర్సింహారావు స్థానంలో మిర్యాలగూడ 2 టౌన్ కి వచ్చారు. ఆయనకు ఎస్ఐలు, సిబ్బంది స్వాగతం పలికారు.

# నేలకొండపల్లి ఎస్సైగా తోట నాగరాజు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ఎస్సైగా తోట నాగరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో పనిచేసిన బొల్లగాని సతీస్ బదిలీ పై ఖమ్మం త్రీ టౌన్ కి వెళ్ళారు.ఖమ్మం టూ టౌన్ ఎస్సైగా చేసిన నాగరాజు బదిలీ కావటం నేలకొండపల్లి లో ఎస్సైగా భాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు తప్పవన్నారు.అనంతరం ఎస్సైకి పలువురు రాజకీయ నాయకులు స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు.



# ఖమ్మం -నల్గొండ- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా కోడిరెక్క ఉమా శంకర్

## -ఉన్నత విద్యావంతుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఉమా శంకర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం- నల్గొండ- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో త్వరలో జరుగనున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఉన్నత విద్యావంతుడు తెలంగాణ ఉద్యమకారుడు కోడిరెక్క ఉమా శంకర్ బరిలో నిలబడేందుకు ఆసక్తి చూపిస్తు న్నారు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం బి చందుపట్ల గ్రామంకి చేందిన కోడిరెక్క వెంకన్న- పద్మ దంపతుల కుమారుడు కోడిరెక్క ఉమా శంకర్.ఆయన స్వస్థలం సూర్యాపేట జిల్లా అయినప్పటికీ జననం విద్యాభ్యాసం ఉద్యోగం ఖమ్మం జిల్లాలో స్థిరపడ్డారు. ఎంఎస్సీ బిఎడ్ ఎంఎస్ డబ్ల్యు డబుల్ మాస్టర్ డిగ్రీల్లో పట్టా పొంది గత 14 సంవత్సరాలుగా ప్రైవేట్ కళాశాలలో అధ్యాపకుడిగా అనుభవం ఉండటంతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలతో ఉమా శంకర్ దూసుకపోతున్నారు. గతంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. ప్రైవేట్ అధ్యాపకుల లో మంచి పేరు సంపాదించారు. ప్రస్తుతం యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షు లుగా పని చేస్తుండటం వలన రిజిస్టర్డ్ యువజన మహిళ సంఘాల మద్దతు ఉమా శంకర్ కె అంటున్నారు. సమాజ సేవలో భాగంగా తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ స్థాపించి యువతకు అవగాహన సదస్సులు ఉపాధి శిక్షణలు నిర్వహించినందుకు గాను కేంద్ర ప్రభుత్వ సంస్థ నెహ్రూ యువ కేంద్ర అధ్వర్యంలో 2022-2023 జిల్లా ఉత్తమ యువజన అవార్డును అందుకున్నారు. ఎన్.ఎస్.ఎస్ పి.ఓ గా ఎనిమిది సంవత్సరాలుగా పని చేస్తున్న ఉమాశంకర్ ఎన్నో సార్లు జిల్లా అధికారుల ప్రశంసలు అందుకున్నారు.

**ఉద్యమ మరియు రాజకీయ ప్రస్థానం**

2009 లో తెరాస అధినేత కేసీఆర్ ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నందు కధనబేరి నిర్వహించిన సమయంలో కేసీఆర్ సమక్షంలో తెరాస పార్టీలో చేరి ఉద్యమంలో పాల్గొన్నారు. స్వతహాగా నాటి నల్లగొండ జిల్లా ప్రాంత వాస్తవ్యులు కావడం తన బాబాయ్ కోడిరెక్క మురళి అప్పటికే తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం వల్ల ఆకర్షితులై తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవశ్యకతను గుర్తించి ఉద్యమంలో పని చేశారు. భవిష్యత్తుని సైతం పణంగా పెట్టీ ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా తెరాస పార్టీకి ఎల్లప్పుడూ క్రమశిక్షణ గల కార్యకర్తగా పేరు తెచ్చుకున్నారు.ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కోడిరెక్క ఉమా శంకర్ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అవులూరి సౌమ్య రెడ్డి ని 2011 సంవత్సరంలో కులాంతర వివాహం చేసు కున్నారు. వీరికి ఇద్దరు కుమారులు (కవలలు)ఇద్దరు చెల్లెళ్ళు తల్లి గృహిణి తండ్రి విశ్రాంత ఉద్యోగి.ఎన్నో ఏళ్లుగా అధ్యాపకునిగా పని చేస్తుండటం యువతలో మంచి పేరు ఉండటం సేవ కార్యక్రమాలు తెలంగాణ ఉద్యమ నేపథ్యం మూడు జిల్లాల్లో పట్టు సాధించే దిశగా పయనించడం కలిసి వచ్చే విషయాలు.యువత రాజకీయాల్లోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అందుకే ఈ సారి ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని నన్ను అశీర్వదించవలసినదిగా మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నన్ను గెలిపించవలసినదిగా ఈ సందర్భంగా కోరారు.

# మతోన్మాదం- ఫాసిజం పై పోరాటమే కామ్రేడ్ తాండ్ర కుమార్ కి నివాళి

## యంసిపిఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా మియాపూర్ క్రాస్ రోడ్ వద్ద గల స్మారక స్తూపం నుండి యం.ఏ నగర్ వరకు ర్యాలీ జరిగింది.అంతరం " కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలకు నిరసనగా జరిగిన రాష్ట్ర సదస్సు కు ఆయన ముఖ్య వక్తగా హాజరైన యంసిపిఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ..ప్రస్తుత దేశంలో మతం మైలేజిని పొందటమే బిజేపి నైజమని అని అన్నారు. పది సంవత్సరాల మతపాలనాతో దేశాన్ని




మతోన్మాద ఫాసిస్టు విధానాలను పెంచిపోసించిదని అన్నారు.ప్రస్తుత రాబోయే ఎన్నికలలో మతం మైలేజీని పొందటానికి అనేక జిత్తులమారి మత ఆర్థిక విధానాలను ప్రజల పైన మోపుతుందని అన్నారు. దేశంలో మైనార్టీ వర్గాలకు ప్రజలకు రక్షణ లేదని అది బిజెపి ప్రభుత్వం ద్వారానే స్పష్టత అయిందని బిజెపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగ ధర్మాలను రాజ్యాంగ వ్యవస్థను కొల్లగొట్టి ఆ స్థానంలో మనుధర్మ విధానాన్ని బలపరుస్తుందని ఆరోపించారు. ఇప్పటికే ప్రశ్నించే గొంతుల పైన అనేక కాంక్షలు పెడుతూ జైలలో పెట్టిందని అన్నారు. గతంలో సెక్యులర్ పేరుతో పరిపాలన చేసిన కాంగ్రెస్ అవలంబించిన ఆర్థిక విధానాన్ని పెట్టుబడిదారీ వ్యవస్థని ప్రస్తుతం మరో కోణంలో బిజెపి పెంచి పోషిస్తుందని ఆరోపించారు. బిజెపి మతం ఫాసిజం పెట్టుబడి దారి ఆర్థిక విధానాలను దేశాన్ని మరింత దిగజార్చే విధానాల అవలంబిస్తున్నాయి దీనికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటం చేయాలని ఆ పోరాటంలో భాగమే రైతులు కార్మికులు సంఘటితంగా చేస్తున్న సమ్మె ఫిబ్రవరి 16 గ్రామీణ బంద్ పిలుపు అని ఉన్నారు. అమలుపరుస్తున్న మిత్రపక్షాలను 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించనే లక్ష్యంగా మెజార్టీ ప్రజలు పనిచేయాలని పిలుపునిచ్చారు మతం మైలేజీని పొందడానికి ఎత్తులు చిత్తులు వేస్తున్న బిజెపికి తగిన గుణపాఠం చెప్పడమే కామ్రేడ్ తాండ్ర కుమార్ కి ఘనమైన నివాళు లని అన్నారు. కామ్రేడ్ తాండ్ర కుమార్ గారు ఎం సి పి ఐ యు పోరాటాలను బలపరుస్తూ అనేక త్యాగాలు చేసి పార్టీలో ఉన్నతమైన బాధ్యతలకు ఎదిగారని ఆ కోణంలోని స్వార్థం కాకుండా నిస్వార్థ లక్ష్యంతో పార్టీకి పనిచేస్తూ అనేకమంది నాయకత్వాన్ని పార్టీకి అందించాలని తెలియజేశారు ఆయన త్యాగం స్మరించదగినదని గుర్తు చేశారు.

# గంజాయి డ్రగ్స్ కు అలవాటు పడి యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు సుధీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**



డ్రగ్స్, గంజాయి మత్తుకు సంబంధించినటువంటి మాదిక ద్రవ్యాలకు అలవాటు పడి యువకులు జీవితాలను నాశనం చేసుకోవద్దని సుధీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతి గ్రామాలలో గంజాయి డ్రగ్స్ మద్యం వంటి మాదకద్రవ్యాల పైన తల్లిదండ్రులకు యువకులకు ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు బుధవారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో , వారి నివాసంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ గంజాయి డ్రెస్ మాదకద్రవ్యాలు అమ్మినా,కొన్నా చట్టరీత్యా చర్యలు ఎదుర్కొని జైలు శిక్ష అనుభవించాల్సిన పరిస్థితి ఉంటు ందని ఆయన అన్నారు. యువత ఇటువంటి చెడు అలవాట్లకు పోకుండా క్రీడలకు, చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

# కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా సుంచు బాలరాజు



**చేర్యాల,ఫిబ్రవరి 14 అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గం ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు, చేర్యాల మండలంలోని గుర్జాకుంట గ్రామంలో బుధవారం మండల ముఖ్య నాయకుల సమక్షంలో కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నికల్లో భాగంగా,గ్రామ శాఖ అధ్యక్షుని గా సంచు బాలరాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, మంజ మల్లేశం, రంగు శివశంకర్ గౌడ్, తాళ్లపల్లి వెంకటేష్, ఆదినారాయణ,రాజమల్లు, మరియు ఎంపీటీసీ రవిచ ందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు భూమని బాలరాజు, ఉపేందర్, శ్రీకాంత్, వెంకటేష్ పాల్గొన్నారు.

# రాయపర్తి ఎస్సైని సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా బృందం

**అక్షిత న్యూస్ రాయపర్తి**

పోలీస్ స్టేషన్ రాయపర్తిలో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వడ్డే సందీప్ కుమార్ ను ఈరోజు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా బృందం రాయపర్తి పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమ%శీ%లో రాయపర్తి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్ రాయపర్తి టౌన్ కో-ఆర్డినేటర్ ఉబ్బని నవీన్ వివిధ గ్రామాల సోషల్ మీడియా ఇన్చార్యులు అంగిరేకుల మధుకర్ గుగులోతూ వెంకన్న బాదావత్ సురేష్ నాయక్ కందుకూరి రవి గూడెల్లి యాదగిరి బెల్లి రాజు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

## -ఏఐటీయూసీ బీఓసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె అశోక్



**చేర్యాల,ఫిబ్రవరి 14 అక్షిత ప్రతినిధి:**

ఈనెల16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ బీఓసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం చేర్యాల మండల కేంద్రంలో సమ్మె వాల్ పోస్టర్లను అందె అశోక్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను విభజించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కోడ్ లు తీసుకొచ్చి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. సమాన పనికి సమాన వేతనం, ప్రతి కార్మికునికి 26వేల కనీస వేతనం అమలు చేయాలని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ గ్రాట్యూటీ సదుపాయాలు కల్పించాలన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానానికి నిరసనగా కార్మిక సంఘాల జేఏసీ ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయడానికి అన్ని కార్మిక సంఘాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లం అంజయ్య, పొన్నబోయిన మమత, గజ్జల సురేందర్, గూడెపు సుదర్శన్, కర్రె రవి, నంగి కనకయ్య, దండెబోయిన వెంకటేష్, శిగుళ్ల నరేష్, కొలిపాక భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు యువకులు ప్రాణాలు కాపాడిన కీసర 108 సిబ్బందికి అభినందనలు తెలియజెసిన డాక్టర్లు

**అక్షితన్యూస్ ఘట్కేసర్ బుధవారం 14**

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల పరిధిలోని శివారెడ్డి గూడ చౌరస్తా వద్ద జరిగిన ఆక్సిడెంట్ లో రాంపల్లి గ్రామానికీ చెందిన ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి, ఘట్కేసర్ నుండీ తమ గ్రామానికీ బైక్ మీద ప్రయాణిస్తున్న యువకులను గుర్తు తెలియని వాహనం బలంగా డీ కొట్టడంతో ప్రశాంత్,32 సం, మరియు శ్రీకాంత్, 26సం,అనే యువకులకు బుధవారం తీవ్ర గాయాలయ్యాయి, ప్రశాంత్ అనే యువకుని కడుపు భాగంలో పెద్ద గాయం జరిగి ప్రేగులు బయటకు రావడంతో తోటి ప్రయాణికులు భయబ్రాంతులకు గురి అయ్యారు, రక్తపు మడుగులో పడి ఉన్న అతడిని చూసిన తోటి ప్రయాణికులు, 108 కు సమాచారం అందించారు, సమాచారాన్ని అందుకున్న కీసర 108 సిబ్బంది, ఈ.ఏమ్.టి చిత్రం రవి, పైలట్ రాంచందర్ లు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని వాళ్లకి ప్రధమచికిత్స చేసి ప్రాణాలు కాపాడారు తదం తరం గాంధీ హాస్పిటల్ కు తరలించరు కీసర 108 సిబ్బందికి డాక్టర్లు అభినందనలు తెలియజేశారు...

# ఎంసిపిఐ యు నాయకులు తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి వేడుకలలో పాల్గొన్నా సిపిఎం నాయకులు చల్లా శోభన్.



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

అమరజీవి ఎంసిపిఐ యు నాయకులు కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఎం.ఏ నగర్ లో పార్టీ కార్యాలయం తాండ్ర రామచంద్రయ్య స్మారక భవన్ వద్ద అభిమానులు , పార్టీ నేతలు నిర్వహించిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సిపిఎం ఇంచార్జి నాయకులు చల్లా శోభన్ పాల్గొని ఆయనకి ఘనమైన నివాళి అర్పించారు తాండ్ర కుమార్ నగరంలో కి వలస వచ్చిన పేద మధ్యతరగతి ప్రజల హక్కుల కోసం ఇళ్ల స్థలాల కోసం అవిశ్రాంత పోరాటాలు చేసి ప్రజల భాగస్వామ్యంతో విజయ వంతం చేసిన అరుణ పతాక ముద్దు బిడ్డ కామ్రేడ్ అమరజీవి తాండ్ర కుమార్ అని అయన సాహెూసోపేతమైన సేవలను ప్రజలు చిర స్మర నీయంగా గుర్తుంచుకుంటారని దాదాపు గా పదుల సంఖ్యలో పేదల నివాసం ఉంటున్న బస్తీ, కాలనీల రూపకల్పనలో అయన ఎం సిపిఐ యు పార్టీ తరుపున విశిష్ట సేవలను అందించిన పోరాటాల ఘని అని అన్నారు. ఎం.ఎ నగర్ లో నీ అయన స్మారక స్థూపం కి ఘన నివాళు లుపల్లె అర్పించారు . ఈ కార్య క్రమంలో లో ఎంసిపిఐ యు నాయకులు మద్దికాయల అశోక్ ఓంకార్, మైదం శెట్టి రమేష్, అనీల్ కుమార్, వనం సుధాకర్ , దశరథ్ నాయక్, డప్పు రాములు, కొడిపాక రాజు, కర్ర దానయ్య, తుకారాం నాయక్, పల్లె మురళీ తది తరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కుటుంబాలకు అండగా ఉంటాం

## జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

జర్నలిస్టులకు కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ అన్నివేళలా అండగా ఉంటుందని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని షాదిఖానాలో ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గం యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ లో సభ్యత్వం ఉన్న జర్నలిస్టు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 1లక్ష రూపాయలు ఆర్థిక సహాయంగా



అందజేస్తామన్నారు. తల్లిదండ్రులు మరణిస్తే రూ. 15,000 వేలు, అలాగే బార్య పిల్లలు అనారోగ్య గురి అయితే.. వారికి రూ10000 వేలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో సినీయర్ జర్నలిస్టు రాంబాబు , ప్రెస్ క్లబ్ జిల్లా నాయకులు తంగెళ్లపల్లి లక్ష్మణ్, చెరుకుపల్లి శ్రీకాంత్ కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిడుమర్తి గాంధీ, కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, కోశాధికారి చీమచంద్రశేఖర్ ఉపాధ్యక్షులు సురేష్, సహాయ కార్యదర్శి శ్రీహరి, మహమ్మద్ వాసు,దినేష్,సునీల్,నజీర్,హరీష్, సతీష్ పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా మహిళా ఇన్విటేషన్ కబ్బడి పోటీలు విజయవంతం చేయాలి...సుందరి నాగేశ్వర్ రావు

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

ఆల్ ఇండియా మహిళా ఇన్విటేషన్ కబ్బడి పోటీలు విజయవంతం చేయాలని గడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వర్ రావు అన్నారు. శ్రీ అరవింద ధ్యాన మందిరం 52వ వార్షికోత్సవం సందర్భంగా సుందరి నాగేశ్వర్ రావు ఆద్వర్యంలో ఈనెల 18నుండి 22వరకు గడ్డిపల్లి గ్రామంలో ఆల్ ఇండియా మహిళా ఇన్విటేషన్ కబ్బడి పోటీలకు సంబందిచిన కర్రపత్రాన్ని బుధవారం అవిస్కరిచారు. ఈసందర్భంగా సుందరి నాగేశ్వరావు మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలు నిర్వహించడానికి సహకరిస్తున్న తెలంగాణ ఒలంపిక్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి కె జగదీశ్వర్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సూర్యాపేట జిల్లా కబ్బడి అసోషియేషన్ అధ్యక్షులు రాంచదర్ గౌడ్, నల్గొండ జిల్లా కబ్బడి అసోషియేషన్ అధ్యక్షుడు రామినేని భూలోకర్ రావు మాట్లాడుతూ



జాతీయస్థాయి క్రీడలు నిర్వహించడం అబినందనీయం అన్నారు. 12రాష్టాల జట్లులు ఈ టోర్నమెంట్లో పాల్గొంటాయని వివరించారు. ఆనంతరం క్రీడా ప్రాగణం ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనేజర్స్ బచ్చు ఉపేందర్, మేకల వెంకటేశ్వర్లు, బచ్చు రమేష్, రామినేని దిలీప్, కర్నం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# శారదా స్కూల్ లో వసంత పంచమి వేడుకలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**



నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శారదా విద్యానికేతన్ లో బుధవారం రోజు వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి పూజ, హెూమం, సామూహిక అక్షరాబ్యాసం నిర్వహించి నూతన అడ్మిషన్స్ తీసుకున్న విద్యార్థులకు వైట్ యూనిఫామ్, స్లెట్స్ అశ్రీత అందజేశారు. వసంత పంచమి వేడుక విశిష్టత గురించి ప్రన్సిపాల్ నీరజ వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

రహదారి భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని మరిపెడ ఎస్సై తహిర్ బాబా సూచించారు. బుధవారం రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా మహబూబాబాద్ ఎస్పీ ఆదేశాల మేరకు మరిపెడ పట్టణం లో బైక్ ర్యాలీ నిర్వహించి, రోడ్డు నియమాలు అనుసరిస్తూ హెల్మెట్ దరించి వాహనాలు నడుపుతున్న వారికి మహబూబాబాద్ జిల్లా పోలసుల తరుపున అభినందనలు తెలుపుతూ గులాబీ పువ్వులు ఇచ్చి వారిని ప్రోత్సహించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారి భద్రత కోసం అధికారులు కృషి చేయాలని, ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమం లో సీరోల్ ఎస్సై విజయ్ కుమార్, చిన్న గూడూరు ఎస్సై జాన్సి , ఎస్సై లు మరియు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 18న రాష్ట్ర ముఖ్యమంత్రి కొడంగల్ రాక

**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ , పోలీసు అధికారులతో కలిసి బందోబస్తు ఏర్పాట్లు**



**కొడంగల్, అక్షిత ప్రతినిధి :**

వికారాబాద్ జిల్లా కొడంగల్ ఈ నెల 18 వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యట న సందర్భంగా వివిధ అభివృద్ధి పనులు , శంకు స్థాపనలు చే యు సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ %ఖూా% , పోలీసు అధికారులతో కలిసి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించా రు. ఎలిప్యాడ్, సభా స్తల ప్రాంగణం వద్ద బరికెడ్స్ ఏర్పాటు, పా ర్కింగ్ స్థలాలను పరిశీలించి ఎలాంటి అవాంచనీయ సంఘటన లు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతు ందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్గి సిఐ సోమ నర్సయ్య, సిఐ రామ్ లాల్, శేఖర్ గౌడ్, వారు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రానికి ప్యాన్ల వితరణ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం గ్రామంలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులు కోరట్లగూడెం గ్రామంలో ఉన్న అంగన్ వాడి సెంటర్ కి ఫ్యాన్లు పిల్లల కుర్చీలు పలకలు వాటర్ కాన్లు వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో మంకేనపల్లి నాగేశ్వరరావు సరికొండ పణి భూషణ చారి పల్లపాటి వెంకటేశ్వర్లు బచ్చలకూరి నాగరాజు మార్తి కోటి మర్తి వెంకట రామయ్య బచ్చలకూరి నాగేశ్వరరావు సుంకర భూచక్రవర్తి షేక్ మహబూబ్ పాషా బచ్చలకూరి ఎర్ర వెంకయ్య గోపి నాదులు అంగన్ వాడీ టీచర్ బచ్చలకూరి నిర్మల సోహెల్ సొహెల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో ఘనంగా ముగిసిన రవాణా వారోత్సవాలు -డిటిఓ ఎండి గౌస్ పాషా

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**




గత నెల రోజులుగా జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ వారి ఆదేశాలతో జిల్లాలో వివిధ రూపాల్లో నెలరోజుల పాటు ప్రజలకు ప్రయాణికులకు సందర్భంగా హెల్మెట్ల గురించి సీటు బెల్టు ఓవర్ స్పీడ్ ఓవర్లోడు ల గురించి జీపు ద్వారా అవగాహన కల్పించి ఈరోజు ముగింపు సందర్భంగా జిల్లా ప్రధాన కార్యాలయంలో మీటింగ్ ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అచ్చంట వరప్రసాద్ సీనియర్ ఏవోలు జాహిద్ అలీ సుధాకర్ అలాగే సీనియర్ అసిస్టెంట్ సంతోష్ రత్నరాజు నదీమ్ రెడ్డి కానిస్టేబుల్ సరిత హెూంగార్డు అలీ అన్వర్ ప్రభాకర్ సెక్యూరిటీ శ్రీనివాస్ అలాగే అన్ని కార్మిక సంఘం ఆటో ట్రాక్టర్, లారీ కార్ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు పాల్గొన్న వారందరికీ డిటిఓ ధన్యవాదాలు తెలియజేశారు.

# విస్తృతంగా తపాలా సేవలు

**-ఖమ్మం పులిపాటి నగర్ 2లో తపాలా పోస్ట్ బాక్స్ సేవలు ప్రారంభం**
**-డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో సేవలపట్ల పలువురి హర్షం**
**-పోస్ట్ బాక్స్ సేవలను ప్రారంభించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా తపాలాశాఖ సూపరింటెండెంట్ రవికుమార్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**




తపాలా శాఖ సేవలు విస్తృతమయ్యాయని తపాలాశాఖ ఉమ్మడి ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ రవికుమార్ అన్నారు. బుదవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని గొల్లగూడం రోడ్డులోని మమత మెడికల్ కాలేజీ సమీపంలోగల పులిపాటి నగర్ 2 లో డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో తపాల శాఖ నూతన పోస్ట్ బాక్స్ సేవలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత 30 సంవత్సరాల క్రితం గూగుల్ ఈ-మెయిల్ మరియు కంప్యూటర్ యుగం ఉండేది కాదని, ఆ రోజుల్లో పోస్ట్ కార్డు ఉత్తరాలు ఎంప్లాయిమెంట్ కార్డు కవర్లతో ప్రారంభమైన తపాలాశాఖ నేడు బ్యాంకింగ్ రంగంలో మరియు సేవింగ్స్ లో కూడా బ్యాంకింగ్ సెక్టార్ కు తీసిపోనీ విధంగా సేవలందిస్తూ వినియోదారుల మన్ననలు పొందుతూ వస్తున్న విషయం విధితమేనన్నారు. ఈప్రాంత వాసులకు పోస్టల్ సేవలు విస్తృత పరిచేందుకు సామాజిక సేవకులు పౌర సమితి అధ్యక్షులు మహాత్మా గాంధీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నూతన పోస్ట్ బాక్స్ సేవలు ప్రారంభించడ%శీ% హర్షనీయమని ఉమ్మడి ఖమ్మం జిల్లా తపాలశాఖా సూపరింటెండెంట్ రవికుమార్ అన్నారు. ఈసందర్భంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం డాక్టర్ పులిపాటి ప్రసాద్ మాట్లాడుతూ తపాలాశాఖ సేవలను విస్తృత పరిచేందుకు మాప్రాం తంలో పులిపాటి నగర్ 2 లో ఈకార్యక్రమాన్ని చేపట్టడం జరిగిం దని, తపాలశాఖ సూపరింటెండెంట్ రవికుమార్ కు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. తొలుత తపాలశాఖ ఉమ్మడి ఖమ్మం జిల్లా సూప రింటెండెంట్ రవికుమార్ కు స్వాగతం పలికి, శాలువాతో ఘన గా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వాసిరెడ్డి నాగేశ్వరరావు గుమ్మడివల్లి శ్రీనివాస్ గోల్ల రాధాకృష్ణమూర్తి సిద్ధంశెట్టి శ్రీకాంత్ కోదుమూరి భద్రయ్య మాసేటి వర ప్రసాద్ రావు వెల్లంపల్లి వెంకటసుబ్బయ్య వైఎన్. రామకృష్ణమూర్తి వంశీ శ్రీనివాస్ ప్రవీణ్ కుమార్ పెనుగొండ సూర్యప్రకాష్ రావు రాధాకృష్ణ పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయండి

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

ఈ నెల 16 వ తారీఖున కేంద్రం లోని నరేంద్రమోడీ ప్రభుత్వం అవ్వాలంబిస్తున్న, కార్మిక, రైతు వ్యతిరేక, పెట్టుబడిదారుల అనుకూల విధానాలను నిరసిస్తూ , అన్ని కార్మిక సంఘాల, రైతు సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాపితంగా జరుగుచున్న బంద్ ను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ రోజు మండల కేంద్రం లోని ఎం ఎస్ భవన్ లో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాలను ఈ పదేండ్ల కాలంలో సవరించకుండా నిర్లక్ష్యం వ్యవహరించడంతో కార్మికుల ప్రమాణాలు దిగజారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసరవ సరుకుల ధరల విపరీతంగా పెరిగాయని వీటిని నియంత్రించడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. నాలుగు లేబరు కో డ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై జరిగే భారత్ బంద్ సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకుబ్, ఐ ఎఫ్ టీ యూ జిల్లా అధ్యక్షులు కామాళ్ళ నవీన్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంపీటీసీ పాకాల పరమేష్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాల్దురి సందీప్ ఏ ఐ వై ఎఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు, వ్యవసాయ కార్మిక సంఘము మండల కార్యదర్శి తాళ్ల తిరపయ్య, ఎస్ టీ సెల్ అధ్యక్షులు శివకుమార్, సీఐటీయూ నాయకులు కోటేశ్వరరావు, దావోజీ తదితరులు పాల్గొన్నారు.

